శ్రీ సద్గురు విలాసము

Sl No 727

Sl No. 7927

Acc No. 6868.

శ్రీరస్తు

శ్రీ సద్గురువిలాసము.

—:0:—

ఇది

OFFICE OF THE REGISTRAR OF BOOKS, MADRAS. 25 NOV. 95

సుధీజనవిధేయుండగు

తాళ్లూరి. నారాయణకవిచే, రచియింపఁబడి,

మహారాజశ్రీ రాజువోలు. వేంకటాచలం పంతులవారిచే

ఒంగోలు.

బ్రహ్మశ్రీ ధారా. మార్కండేయశాస్త్రులవారి

పరమానందవిలాసినీ ముద్రాక్షరశాలయందు ముద్రింపించి

ప్రచురింపఁబడియె.

1895.

Registered Copy Right.

దీనివెల ౬-అణాలు.

పీఠిక.

శ్రీ సచ్చిదానంద గురు పరబ్రహ్మణేనమః.

శ్రీ సద్గురు విలాసము.

ఇది

అష్టాంగయోగోత్కృష్ట నిష్ఠాగరిష్ఠులగు తాళ్లూరి, కృష్ణామాత్యునిచేతను, దత్పుత్రుండును, శ్రీవత్స సగోత్రుండును, ఆపస్తంభసూత్రుండును, సద్గురుచ్ఛాత్రుండును, భగవత్కథా పారాయణుండును నగు నారాయణ కవిచేతను రచియింపంబడి బ్రహ్మశ్రీ మైలవరము వేంకట శివార్య వర్యునిచే సరిచూడబడి వారి శిష్యుండును శ్రీమదనంతపురము తాలూకా మాల్యవంత గ్రామ నివాసులును ప్రస్తుతము దక్షిణమహారాష్ట్ర యినుపదారి చీఫ్‌గార్డుగా నుండిన మహారాజశ్రీ రాజువోలు. వేంకటాచలంపంతులవారు, ధన వినియోగ పూర్వకముగాఁ బ్రేరేపింపఁ దదనుమతంబున ముద్రితమై ప్రచురింపఁబడియె.

వలయువారలు దొనకొండ, రైలుస్టేషను పోస్టాఫీసు, ఆర్, వెంకటాచలంపంతులుగారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

శ్రీరస్తు.

సీ॥ శ్రీకరంబుగ దర్శి సీమలోఁ జేరిన సిప్పట్లపాటూరి నిలయుఁడైన । తాళ్ళూరికృష్ణప్రధానాగ్రగణ్యుండు జ్ఞానాంబయందు ఘనంబుగాను । నయ్యప్పరాజ రామామాత్యగురుమూర్తి నారాయణాహ్వయ వీరభద్ర । యల్లమందయనంగ నాత్మజాతులఁగాంచె నందు నారాయణాహ్వయుఁడమల । వరపుశ్రీవేంకట శివాఖ్యగురువరేణ్య।ఘనకృపాలబ్ధమహిమచేఁ గడుముదమునఁ । గోరి రచియించినాఁడ సద్గురువిలాస । మవని నాచంద్రతారార్కమగుచు వెలయ.

సీ॥ శ్రీపార్వతీనాథ సేవాధురీణుండు ధాత్రి శ్రీవత్సగోత్రజుండు । రాజువోలుకులాబ్ధి రాకాశశాంకుండు సతతాగమాంతప్రచారకుండు । శ్రీవేంకపామాత్య సీతాంబికాగర్భ జాతుండు లోకవిఖ్యాతయశుఁడు । దానసత్యౌదార్య ధైర్య గాంభీర్యాది సకలసద్గుణవిచక్షణుఁడునైన । వేంకటాచలమంత్రిప్రవీణుఁడతుల । కుతుకమునఁ జిగురొత్త సద్గురువిలాస । మచ్చుగూర్పించి కోవిదులెన్నఁగ । ధరను బ్రచురంబు గావించె దయదలిర్ప.

క॥ ధరలోఁ దాళ్ళూరికులా । కరుఁడగు కృష్ణయ్యమంత్రి ఘనతపకృతివ
త్సర జ్యేష్ఠబహుళసప్తమి । నరయఁగ యత్యాశ్రమంబు నందె ముదమునన్ ॥

మ॥ పంచపాది॥ కలిసంవత్సరముల్ శశాంకనిధివార్క్రన్యాధిపామ్నాయసం
ఖ్యలచే వర్తిలుచుండఁ గా వికృతివర్షాషాఢ మాసాసితో
జ్జ్వలపక్షంబునఁ బంచమీదివస భాస్వద్వారమధ్యాహ్నమం
దిలఁ దాళ్ళూరికులాబ్ధిచంద్రుఁడగు శ్రీకృష్ణప్రధానోత్తముం
డలరన్ బొందె సదాశివేంద్రపద నిత్యానందసద్ధామమున్॥

శ్రీ సద్గురువిలాసము.

నాటరాగము ॥ ఆదితాళము.

శ్రీగురుంభజామి । సదామది ॥ శ్రీగురుం ॥ శ్రీగురువరుఁగొ, ల్చినఁగరుణావతి । నాగమమంత్రరహస్యముఁదెల్పును ॥ శ్రీ॥ సతతముముక్షువ్రత । వితతిఁద్రుంచియతు । లితమతితోన । ద్గతినిచ్చును బర ॥ శ్రీ ॥ మానుగనీవును । నేననియెటియభి । మానముడఁచిసు । జ్ఞానమొసఁగుపర ॥ శ్రీ ॥ అనయమునారా । యణదాసకృతా । ర్చన లకలరిదయఁ । గను వేంకటశివ ॥ శ్రీగురుంభజామి ॥

సౌరాష్ట్రరాగము ॥ త్రిపుటతాళము.

సోహమనికనరా ॥ సోహమనుచును గురుముఖంబున । సులభముగఁదెలిసినసుజాలడె । మోహవారిధిలోనఁబడియిటు । మునుఁగుచుండఁగనేలజీవుఁడ ॥ సోహమనికనరా ॥ కోరికలుచేకూరమూలా । ధారచక్రవిహారుఁడైతగు । వారణాననుఁజేరియతనికి । నారునూరులొసంగిజీవుఁడ ॥ సోహ ॥ పూనిలింగస్థానస్వాధి । ష్ఠానచక్రము పైనవాణీ । జానిగలఁడు విరాననేగియు । వానికార్వేలొసఁగిజీవుఁడ ॥ సోహ ॥ సారెకుసుమణిపూరకంబను । చారుచక్రముపైన నుండిన । శ్రీరమాధిపునకునుభక్తిని । నారువేల్లర్పించిజీవుఁడ ॥ సోహ ॥ పొందిహృదయమునఁదనాహత । మందుగిరిజాయుక్తుఁడైతగు । నిందుధరునకుషట్సహస్రము । లందముగనర్పించిజీవుఁడ ॥ సోహ ॥ పాదుకొనికంఠస్థళంబున । మోదముననువిశుద్ధచక్రము । మీఁదవిహరించెటి జీవున । కాదరమునసహస్రమొసఁగియు ॥ సోహ ॥ పాయకనుభ్రూ

ద్రియములఁ। గదిసిశబ్దముల। నిర్ణయించివిను। నేర్పరినెఱిఁగిన ॥నీవే॥ స్పర్శేంద్రియమున । స్పర్శములైధువి । మర్శచేయున । వ్మాన్యనె ఱింగిన ॥ నీవే ॥ పదిరూపంబులు ॥ ముదమునఁగన్నులఁ । గదిసికాం చునా । సదములునెఱిఁగిన ॥ నీవే ॥ రసనేంద్రియమున । రయమున షడ్విధ । రసములమెసవుప । రాత్మరునెఱిఁగిన ॥ నీవే ॥ ప్రియమున గంధ । త్రయమునుఘ్రాణేం। ద్రియమునమూరొ్కను । తెలివినెరింగి న ॥ నీవే ॥ మఱియునుమానస । మతమునెఱిఁగిను । స్థిరుఁడగువేం కట । శివగురునెఱిఁగిన ॥ నీవే ॥

ముదుకులకాంభోజి రాగము ॥ అటతాళము.

తానుతానయ్యేవి । ధ్యానముఁదెలిసినఁ । దానెబ్రహ్మముసో రా । మేనుమనముమాన । మేననుమననము।మానిమానితసచ్చి । దా నందమయుఁడగు ॥ తాను ॥ రజ్జువునందుస । ర్పభ్రాంతిదోచిన । ట్లిజ్జగద్భ్రమతోచి । ఒజ్జలచేదాని । యునికినిదెలిసియ । సజ్జా త్మకమని । సాక్షియైనిలచిన ॥ తాను ॥ పాయకవిమలద । ర్పణమం దుముఖప్రతి । చ్ఛాయతోచినరీతినీ । మాయావిద్యలచేత । మదికల్పి తంబైన । ఆయాశజీవుల । మాయించిమిగిలిన ॥ తాను ॥ అరయఁ దాళ్లారినా । రాయణదాసహృ । త్సరసీరుహమునందున । గురుత రముగమైల । వరపువేంకటశివ । గురురూపముగనుగో । చరమైవె ల్గుచునున్న ॥ తాను ॥

దర్బారు రాగము ॥ అటతాళము.

ఇదివట్టిమాయ । దీనికిఁదుద । మొదలులేదాయ ॥ అదియిది యనుచులే । నిదెకల్పితంబాయ ॥ నిది ॥ వైచిత్ర్యమాయ । నజ్ఞాన మునఁ । దోచినదాయ । చూచినవారిధి । వీచులవిధమాయ ॥ నిది ॥ ఏమిలేదాయ । వుత్తరూప । నామములాయ । యామాసామాయ ।

యనుటనిశ్చయమాయ ॥ నిది ॥ అవ్యక్తమాయ । నందునపహద । హాంకృతులాయ । సవ్యముగజగ । జ్ఞాలమందునమాయ ॥ నిది ॥ గు రిలేకదాయ । వేంకటశివ । గురుడుదయచేయ । ధరనునారాయణ । దాసునంటనిదాయ ॥ నిది ॥

కాంభోజి రాగము ॥ ఆదితాళము.

గురుపదాబ్జములు । గొలిచినవారికి ॥ గోచరించునదియదేక దా । స్థిరముగదేహేంద్రియములవిడచిన । శేషించినదల్లదేకదా ॥ గు రు ॥ సతతమ్మునుజా । గ్రతవర్తనస । మ్మతితోఁగాంచేదదేకదా । అ తులితస్వప్నము । నందలినడవడి । నారయుచుండేదదేకదా ॥ గురు ॥ సకలముసుషుప్తిని । సమసినతఱిఁగ । ప్పకనుండేదల్లదేకదా । ప్రక టితముగఁదు । ర్యమునఁబ్రణవరూ । పకమైవెలిగెడదేకదా ॥ గురు ॥ పొందుమీరనెం । దెందుఁజూడనం । దందేయున్నదియదేకదా । అం దముగానుమ । హాత్ములుగనియా । నందించేదల్లదేకదా ॥ గురు ॥ వి వరింపఁగమై । లవరపువేంకట । శివస్వరూపంబదేకదా । అవనిలో నినా । రాయణదాసున । కనుభవమైనదియదేకదా ॥ గురు ॥

మధ్యమావతి రాగము ॥ అటతాళము.

అమనస్కరాజయోగ । గముఁదెలియరాదు । హరిహరాదుల కైన । నదియలవికాదు । అమ ॥ సులభముగనువారి । ధులనీదవ చ్చు । జెలఁగిచుక్కలులెక్క । చేయంగవచ్చు ॥ నమ ॥ ఇసుకపుప్పు రితాడు । వేయఁగవచ్చు । బొసఁగఁజినుకులనెన్నఁ బూనఁగవచ్చు ॥ నమ ॥ పులిమీసములనును । య్యాలలూగవచ్చు । బొలుపుగనా కాశ । మునుద్రిమ్మంగవచ్చు ॥ నమ ॥ కాలినయినుముఁజక్కఁగద్రొ క్కవచ్చు । లీలఁగొండలుగద । లింపఁగవచ్చు ॥ నమ ॥ ధరనునా రాయణ । దాసురీతిగను । బరగ వేంకటశివ గురునిజేరకను ॥ న మ ॥

ఆనందభైరవి రాగము ॥ అటతాళము.

మనసునిల్పుటయెంతపనిరా ॥ యెంతపనిరా ॥ జీవ । తనం దానుగాంచినం । తనేనిలుచునురా ॥ మన ॥ నోటమాటవచ్చుకంటె । చెప్ప । పాటువేయుటకంటె । బహుసులభమురా ॥ మన ॥ పూలుజేరుటకంటెందలంప । నావు । పాలుగ్రోలుటకంటె । బహుసులభమురా ॥ మన ॥ చిటుకవ్రేయునంతకంటే । వ్రేలి । మెటికవిరచుటకంటె । మెళుకువగదరా ॥ మన ॥ సరగనజ్ఞానముదొలంగ । నైల । వరపువెంకటశివ । గురుకృపగలుగ ॥ మన ॥

ముఖారి రాగము ॥ అటతాళము.

గురుకటాక్షముగల్గుటాయను । దు । ర్గుణములన్నియు సమసిపోయెను । ఘోర । దురితజాలములెల్ల । దూరముందొలంగిపోయె ॥ గురు ॥ సచ్చిదానందమయునింగంటిని । సర్వ । సాక్షినైనేనేనిలిచియుంటిని । యికను । చచ్చిపుట్టుటలనేడు । జడుపెల్లందీరెమంటి ॥ గురు ॥ దేహాత్మబుద్ధియెల్లదొల్గెను । వి । దేహకైవల్యమురాగల్గెను । సం । దేహములేకిసకల । దృగ్రూపమగుచువెల్గు ॥ గురు ॥ కామాదిశత్రులజయించితి । విషయ । స్తోమములనుదలించితి । పరం । ధామునింజిత్తమందుం । దవిలికాంచంగంగల్గె ॥ గురు ॥ కోరిసంతతయోగాభ్యాసునీ । తా । ళ్లూరినారాయణాఖ్యదాసునీ । యఘుని । వారణజేసినమైల । వరపువెంకటశివ ॥ గురు ॥

ముఖారి రాగము ॥ అటతాళము.

శ్రీరమ్యముగనుదే, శీకమూర్తిశ్రీపాద । సారసములు । గొల్వవె । కోరికలన్నిచే । కూరుదుష్కృత్యములు । దూరముచనదెంచునే వోమనసా ॥ శ్రీ ॥ లోకవాసనలతో । లోలతనొందినీ । వేకారుచునుండకే । లోకాంతరాత్ముని । నేకాలముననీవా । లోకించిసుఖ

పొందవే । వోమనసా ॥ శ్రీర ॥ మర్విషయంబుల । తోజతగూడుక । మర్యాదములకేగకె । సార్వకాలమొక్క । సరణిని వెలుగొందు । సర్వమయునిఁజేరవేవోమనసా ॥ శ్రీర । అవనిదాళ్లూరినా । రాయణాభిదాన । కవిదెల్పినటువినవె । భవబంధభయములు । బాయును వేంకట । శివగురుఁగనుఁగొనవె । వోమనసా ॥ శ్రీర ॥

పంతువరాళి రాగము ॥ ఆదితాళము.

ఎందుకు బోర్లఁబడేవిఁక సంసృతి । పొందుచాలుభీభీ మనసా । ముందుగసద్గురు । మూర్తిసమ్ముఖము । నందుఁజేరిశుభ । పొందరాదటె ॥ యెందు ॥ నీచశేవలను । నెలకొనిచేసియు । నేకధనము నార్జించి । దాచిదాచియది । చూచిమురిసెదవు । గోచిమాత్రమును । గొంచపోవుకడ ॥ కెందు ॥ యుక్తవయసుగల । యువిదలనత్యా । సక్తితోడఁగాంచి । రక్తమాంసమూ । త్రపురీషవసా । యుక్తదేహమను । రక్తితోడఁగని ॥ యెందు ॥ కన్నసుతులనం । గనలబాంధవుల । నన్నదమ్ములనుజూచి । యున్నవాఁడనని । యుబ్బులూగెదు । తిన్నఁగనినుఁగడ । తేర్చఁగలరెవీ ॥ రెందు ॥ వేపేటికివిను । వేంకటశివగురు । రాయునిఁగొల్చుచును । శ్రీయుతముగనా । రాయణాఖ్యుఁడన । పాయతఁదెల్పిన । పగిదినిలువుమీ ॥ యెందుకు ॥

ఎదుకులకాంభోజి రాగము ॥ అటతాళము.

ఏమారియుండకుఁడెప్పుడుపోవునో । యీమేనునిశ్చయమా । సామర్థ్యబలమంత్ర । శాస్త్రతంత్రయుక్తు । లేమిపనికిరావుగ । వోజనులారా ॥ యేమా ॥ నూరేండ్లుపరిమాణో । మేరుపరచిరది । సారెకునమ్మకుఁడీ । ప్రారబ్ధవశులకుఁ । బరిమితమెక్కడి । దేర్పోజోమేకాలమో । ఓజనులారా ॥ యేమా ॥ ధాతాదిదేవత । వ్రాతముమానిసం । ఘాతములేమాయెనో । ఖ్యాతిగరామకృ । ష్ణాద్యవ

తారము । లేతెరున్నైపోయెనో । ఓజనులార ॥ ఏమా ॥ మనుశిబియి
క్ష్వాకు । మాంధాతసగరాది । జనుపాలులేమైరోకో । మనదేమి
శాశ్వత । మనవచ్చునుల్లకిక । మనియుండుకాలములో । సద్గతిగనుఁ
డీ ॥ యేమా ॥ ధారుణిఁదాళ్లూరి । నారాయణశర్మ । ధారుఁదై
చెలువొందిన । కారుణ్యమూర్తివేం । కటశివగురుపద । సారసము
లుగొల్చియుఁ । జెడకనిలువుఁ ॥ డేమా ॥

యమునకల్యాణి రాగము ॥ అటతాళము.

శ్రీగురువర్యుని, సేవింపవలెరా । చిన్మయస్థానము, సేరంగ
వలెరా ॥ శ్రీగు ॥ శిరముతెల్లగను । నరవకమునుపే । చెవ్వులకుమం
రము, చేరకమునుపే ॥ శ్రీగు ॥ సరగదంతపుష్టి, సడలకమునుపే ।
పొరలుగప్పికనులు, వోవకమునుపే ॥ శ్రీ ॥ కాయమువణఁకుచేఁ, గ
దలకమునుపే । పాయముచెడివృద్ధా, ప్యమురాకమునుపే ॥ శ్రీగు ॥
వాతాదివ్యాధులు, వడిరాకమునుపే । చేతికిదకండము, సేరకమును
పే ॥ శ్రీగు ॥ గళమునస్వరముత, గ్గకనుండుమునుపే । మలమూత్ర
ములచేత, మెలఁగకమునుపే ॥ శ్రీగు ॥ నడువఁగాళ్లుతడ, బడకుం
డుమునుపే । యొడలిచర్మమువేలు, చుండకమునుపే ॥ శ్రీగు ॥ సం
కోచపడకుగ్రగ, చ్చఱమైలవరపు । వేంకటశివగురుఁ, డేబోధగఱపు
॥ శ్రీ ॥ అలరఁదాళ్లూరినా, రాయణదాసు । పలికినటులవిన్నఁ, బా
పమువాసు ॥ శ్రీగు ॥

కళ్యాణి రాగము ॥ అటతాళము.

ఇతరసంగతులేలరా । సద్గురునిసం । తతముఁగొల్చినఁజా
లురా । సతతముసద్గురు । చరణాబ్జసేవదు । ర్గతినిబోఁద్రోచిస । ద్గతి
నిచ్చుసత్యము ॥ యిత ॥ ఈషణత్రయములను । గలిసిసుఖి । యిం
పఁగఁదలఁపుచును । దోషకృత్యంబులు । తొలఁగకసలిపిసం । తోషిం

పుచుండినఁ । మదముట్టేదెన్నఁడు ॥ యెత ॥ కామాదివృత్తులతో । జేరకనుని । పాకముఁడవై లీలతో । వేమారునీయందు । వెలుగుచుం డుపరం । ధామునిగాంచిత । త్వరుఁడవైయుండకి ॥ యెత ॥ వివిధవిషయపాళీని । యింద్రియములఁ । దవ్వులనీకబాళిని । ప్రవిమలమతినాగి । భువినినారాయణ । కవిదెల్పినటులవేం । కటశివగురుఁగొలువు ॥ యెత ॥

నాదనామక్రియ రాగము ॥ అటతాళము

తెలివిగల్గెదెన్నటికిరా । యెంత । తెలిపినననునీవు తెలియవేటికిరా ॥ తెలి ॥ దేహాత్మబుద్ధిచేనీవు । యీ । మోహసాగరమందు మునిఁగియున్నావు । దేహమెన్నటికీవుగావు । వి । దేహకైవల్యసిద్ధి నిదెలియలేవు ॥ తెలి ॥ సకలేంద్రియములతోఁబొందు । సలిపి । సకలత్వమునవిజ్ఞ, పీగుచునుందు । వికనైనసద్గురునందు । భక్తి । బ్రకటించిపరతత్వ, భావముఁబొందు ॥ తెలి ॥ జన్మములన్నిటిలోన । నర । జన్మమెకుడైన, జన్మముగాన । సన్మార్గముగదీనితోనఁ । బర । చిన్మయునెఱిఁగిభ, జించుబిరాన ॥ తెలి ॥ కేళిలోలతచేబాల్యమున । స్త్రీలోలత్వముననుమే, లుగయవ్వనమున । జాలఁజింతలవార్ధకమున । నిటులఁ । గాలముబోవునుగాకవ్యర్థమున ॥ తెలి ॥ అరమరలేరతాళ్లూరి । నారా । యణదాసబోధఁజ, య్యనవినుమోరి । పరమార్థమునుదెలియుకోరి । మైల । వరపువేంకటశివగురువరుఁజేరి ॥ తెలి ॥

శ్యామాకళ్యాణి రాగము ॥ అటతాళము.

ఎంతబలమైనదిమాయరా । యెంతేని తెలుపుదు నిదిచిత్రమాయ । నాకిదిచోద్యమాయ ॥ నెంత ॥ సంతతముమఱకు । చాతుర్యములుఁగలిగి ॥ వింతలుసేయుచు ॥ వెలసినదాయ ॥ నెంత ॥ ఇల్లాలుకొడుకులు । పిల్లలుసేనని । కలసంసారముఁ । గలిగించుటాయ

॥ నెంత ॥ ప్రజ్ఞానంబ్రహ్మని । భావించఁబోయితే । యజ్ఞానరూప
మై । యడతోచుటాయ ॥ నెంత ॥ భావమునందహం । బ్రహ్మాస్మి
యనఁబోతే । దావచ్చియడ్డమై । తలఁగించుటాయ ॥ నెంత ॥ తత్వ
మసివాక్యతా । త్పర్యమెఱుఁగఁబోతే । సత్వరగనుదానె । సాగనీదా
య ॥ నెంత ॥ అయమాత్మబ్రహ్మని । యానందించఁబోతే । భయజ
గద్రూపమై । భ్రమగొల్పుటాయ ॥ నెం ॥ ధరణిలోపలన్మైల । వరవు
వేంకటశివ । గురుకృపగలిగితే । తిరిగిరాదాయ ॥ నెంత ॥ సారెకుఁ
దాళ్లూరి । నారాయణాఖ్యుని । జేరఁగవెఱగంది । దూరమైపోయె
॥ నెంత ॥

నాదనామక్రియ రాగము ॥ అటతాళము.

మాయమాయమాయను । నిత్యానంద । మయుఁడగుఁగొ
ననాయను । ఈయివగలోక । చాయగనుననుఁ । బాయకుండఁగ ।
దాయనాదిగ ॥ మాయ ॥ భవభయంబులుదీరెను । బహుజన్మసుకృ
తము । లవనిపైఁజేకూరెను । దవిలియుపనిషదర్థసారముఁ । జెవులుదని
యఁగఁగ్రోలుకతమున ॥ మాయ ॥ ఎంచశక్యముగాకను । వివరించి
చూడఁబ్ర । పంచమేతానగుచును । మించియెపుడుఁజరించినిజమును ।
గాంచినంతనెమించురీతిగ ॥ మాయ ॥ చాలచిత్రమాయను । గుర్తెఱుఁగఁ
బోతే । మూలమేలేదాయెను । మేలుగనుగురు । కీలుదెలిసిన । కాల
మునఁగలలీలలేనని ॥ మాయ ॥ దోషపుంజమువీడెను । వేంకటశివ ।
దేశికునికృపతోడను । వాశిగనునారాయణాహ్వాయ । దాసునగునను
బాసినిల్వక ॥ మాయ ॥

రేగుప్తి రాగము ॥ అటతాళము.

లేదులేమర మోక్షము । యెటుజూచిన ॥ లేదు ॥ లేదులేదురగు
రు । పాదాబ్జములుఁగొల్చి । సాదరమగుతత్వ । సాదమొందకయు

న్న ॥ లేమ । విద్రైమలనుగాంచి । యివిసేఁగాదు । కాజనివిడిపించి । పాముగదల్చియ । నాదిమాయను ప్రేడఁ । బోఁదోలియాపైది । యేదోఁచూడకయున్న ॥ లేమ ॥ వేదశాస్త్రజాలముఁ । జదివియుమూల । మేదో తెలియఁజాలము । మోదమునను బుద్ధి । భేదముతోఁదర్క । వాదములాడిన । సాదానికే కాని ॥ లేమ ॥ దృష్టజగముఁరోసి । అంతటికీని । ద్రష్టనేనని తెలిసి । దృష్టద్రష్టలరెంటి । నష్టముజేసివి । శిష్టతెలివితానై । స్పష్టపడకయున్న ॥ లేమ ॥ ఆశపాశముఁగోసి । నారాయణ । దాసునివలెడాసి । వాశిగశ్రీమైల । వరపువేంకటశివ । దేశికుఁగనియుప । దేశమొందకయున్న ॥ లేమ ॥

రేగుప్తి రాగము ॥ అటతాళము.

ఏటికినీభ్రమపోరా । వట్టి । బూటకమనినమ్మికోరా । ఏటికినీ భ్రమ । యెన్నాళ్ళకైనను । గాటికిఁ జేరేదే । కానినిల్వఁగఁబోదు । తేటగనుజాతస్యమరణం । ధృవమటంచును వేదజాలము । మాటిమాటికిఁ జాటుచుండిన । మాటనీమదినాటదేమో ॥ యేటి ॥ కోటివిద్యలు సేర్చుకొన్నఁ । బొట్ట । కూటికే వేఱులేదన్న । నీటిమీఁదిబుగ్గా । వాటముగను తెప్ప । పాటుకాలములోన । ట్టేటఁబుట్టిముంచుఁ ! జేటులకు మూలంబుదీనికిఁ । చాటుపడనేమిటికిఁ బిన్నట । నాటఁగోలెఁద్రికూటమునఁగల । మేటినరయుచుఁ జెడకనిలువుము ॥ యేటి ॥ నిత్యముగా నిదిజుండు । యెవుడు । మృత్యువు వెన్నంటియుండు । నిత్యంసన్నిహితో । మృత్యువనుమనున । నిత్యానిశరీరా । ణియనిశ్రుతులువలుక । సత్యముగవినలేదెయాయమ । భృత్యులకు లోఁబడకనిత్యా । నిత్యవస్తువివేకమునఁగృత । కృత్యుఁడవు కాకమ్మిజీవుఁడ ॥ యేటి ॥ భావింపఁ గలిమిలేములును । జీవ । కావటికుండలవలెను । వేవేగఁజీకటి । వెన్నెలవిధమునఁ । దావచ్చియంతలోఁ ॥ బోవుచునుండును । గావుననునీవిపుడు విభవో । నైవశాశ్వతమనెడు వచనము । కేవలముభావ

మున నెంచియు । ధీవిలక్షణుసేవజేయుము ॥ యేటి ॥ అరివర్గములను జయించి । నారా । యణదాసుబోధనాలించి । నిరతముమండలాం । తరమున వెలుఁగొందు । పురుషోత్తముని మైల । వరపు వేంకటశివ । గురునిగా వీక్షింపుచుండియు । నిరతిశయసుఖతత్పరుడవై । పఱఁగినను సాయుజ్యమోక్షము । కరతలామలకంబుగాదె ॥ యేటి ॥

పంతువరాళి రాగము ॥ ఆదితాళము.

చిద్విలాసమెఱుఁగవలెనురా । ఓరోరిజీవ ॥ చిద్వి ॥ చిద్విలాసమెఱుఁగవలెను । నద్వయాత్ముఁడైనగురుప । దద్వయములుగొలిచి యుపని । షద్విమర్శచేసిపరను ॥ చిద్వి ॥ మూడుదారులరయవలెనురా । నడిదారివోవు । జాడఁజూచికూడవలెనురా । ఆజాడవెంట । నేడుమేడలెక్కవలెనురా । పైమేడఁజేరి । మూడునదులలోనస్నాన । మాడి వేడుకలరఁగాను । మూడువెలుఁగులొకటవెలుఁగఁ । గూడి వెలుఁగుచుండుపరము ॥ చిద్వి ॥ చింతలెల్లఁబాయవలెనురా । దుర్విషయ పాళి । చెంతఁజేరకుండవలెనురా । కామాదిరిపుల । సంతతముహరింపవలెనురా । అజ్ఞానమనెడు । ధ్వాంతమెల్లనడఁచియమిత । శాంతి దాంతికలిగిమాన । సాంతరీక్షమందుఁజేరి । వింతలెల్లఁగాంచిపరమ ॥ చిద్వి ॥ శంకలన్నితీరవలెనురా । నెమ్మనమునందు । పంకుగుణమువిడువవలెనురా । దుష్కర్మతతుల ॥ వంకఁదిరిగిచూడవలదురా । నామాటవినుము । ఇంకనైనమైలవరపు । వేంకటశివయోగిపాద । పంకజములుగొలిచినిష్క । శంకమైనపదవినొందు ॥ చిద్వి ॥

పున్నాగరాగము ॥ అటతాళము.

వానితోసరిలేరురా । ఆత్మనుగన్న । వానితోదీటెవరురా । మానుగలేని । దానినిమాని । పూని బ్రహ్మనుసం । ధానముఁజేసిన ॥ వానితో ॥ అత్తులుముడిచి । యక్షరుఁగడచి । యక్షయపదముఁబ్ర । త్యక్షముగాఁ

గన్న ॥ వానితో ॥ పిండముఁగాంచి । కుండలిఁజెంచి । అండపిండాండబ్ర । హ్మాండములమించిన ॥వానితో॥ బిందువుఁదెలిసి । యందులోఁగలిసి । పొందుమీఱఁగనిత్యా । నందమునొందిన ॥వానితో॥ కోపము విడిచి । తాపములఁడచి । రేపుమాపునుస్వస్వ । రూపముఁగనుఁగొను ॥వానితో॥ క్లేశముమీటి । కోశములుదాటి । ఆశపాశమును । వాసిగఁగోసిన ॥వానితో॥ భవములుదొలఁగ । శివములుగలుగ । భువిలోన వేంకట । శివగురునెఱిఁగిన ॥వానితో సరిలేరురా ॥

హిందుస్థానికాపిరాగము ॥ ఆటతాళము.

మానససద్గురు । ధ్యానముఁజేయవే । మానుగముక్తిని । ధానముఁనిచ్చును ॥మానస॥ పెంపుగజన్మప । రంపరలందును । సొంపుగఁజిక్కిత । పింపఁగనేలను ॥ మానస ॥ తీరనిసంసృతి । వారిధినుంచి । తీరముఁజేరిచి । సారెకుఁబ్రోచును ॥ మాన ॥ దేహముఁరానీ । మోహములేని । సోహంభావముఁ । జూపునుసత్యము ॥ మాన ॥ కర్మముగాని ॥ ధర్మముఁబూని । నిర్మలుఁడవ్వై । మర్మముఁదెల్పును ॥ మాన ॥ ప్రాపునజేర్చి । తాపముదీర్చి । పాపముతెల్లను । బాపును గదవె ॥ మాన ॥ శంకలుదీరఁ । బంకములార । వేంకటశివగురుఁ । డింకనుబ్రోచును ॥ మాన ॥ శ్రీయముతోడనా । రాయణదాసకృ । తాయతబోధస । దావినివేగమె ॥ మాన ॥

యమునాకళ్యాణి రాగము ॥ ఆదితాళము.

ఎంతఁజూచినను సత్యజ్ఞానా । నందమయంబైయున్నదిరా । మందమతులకీమార్గముమిక్కిలి । సందియంబుగనుదోఁచునురా ॥ఎంత॥ భూరిచరాచరభువనకార్యస । త్కారణమదియైయున్నదిరా । చారుతరంబగుసకలోపనిష । త్సారమదియునైయున్నదిరా ॥ ఎంత ॥ పంచకోశవ్యతిరిక్తంబైపరమగోప్యమైయున్నదిరా । పంచవింశతితత్వ

సంచయము । మించిమించువలెవెల్గునురా ॥ యెందు ॥ ప్రకటము గను ద్రివర్ణాత్మిక ప్రణ । వాకారంబైయున్నదిరా ॥ లోకంబులుదన। లోపలఁదాల్చుక । యేకాకృతిమైయున్నదిరా ॥ యెందు ॥ రాకపోకలనువ్యాకులమేమియు । లేకప్రబలియదియున్నదిరా । శోకమోహములఁజోక్కకనిత్యని । రాకారంబైయున్నదిరా ॥ యెందు ॥ ధరవేంకటశివ । గురువరబోధిత । పరమార్థంబైయున్నదిరా । అరయగనారా । యణదాసుకుహృద । యానందంబైయున్నదిరా । యెందు ॥

హిందుస్థానికాపీ రాగము ॥ ఆటతాళము.

నీవువినాపెర । దేవుఁడులేఁడు । భావములోపల । భ్రమయుకచూడు । దేవుఁడెజీవుఁడు । తెలియుమునేడు । నావచనమ్మును । నమ్మునీతోడు ॥ నీవు ॥ సకలజగంబులు । సత్యముగాని । ప్రకృతికృతంబని । భ్రాంతినిమాని । వికలములేని । వృత్తినిబూని । యొకడఁవెనిల్చి । యుండితివేని ॥ నీవు ॥ దారసుతాదులు । ధనమునుగల్ల । దానముధర్మము । దనకేమెల్ల । సారములేనిది ॥ సంసృతియెల్ల । వేరయిదీనిని । విడచుటవల్ల ॥ నీవు ॥ మాయకులోనై ॥ మాటికిభిన్న । కాయమునెత్తుచు । గాశిలకన్న । కాయమునిక్కముగాదిదిసున్న । పాయకదానికిఁ । బరమైయున్న ॥ నీవు ॥ వేంకటశివగురు । విశ్రుతపాద । పంకజయుగ్మము । ప్రాపగుఁగాదా । పంకముతోడుతఁ । బూజింపరాదా । సంకోచంబులు । సమయునామీఁద ॥ నీవు ॥

మధ్యమావతి రాగము ॥ ఆదితాళము.

శ్రీరాజయోగులెల్లఁ । జేరనెళవేదే । వారు । జేరే । విను। మారుచక్రంబుల । కవలఁగాదటవే ॥ శ్రీరా ॥ ఆరుచక్రములన । నవియేవెకోమ్మా । అల్లవి ॥ ఆ । ధారాదియాజ్ఞేయాం । తముగాదటవమ్మ ॥ శ్రీరా ॥ ఆధారమందుండేయధిదైవమెవరే॥ దానికధి॥మూ।

లాధారమందుగణ । నాథుఁడుగదవే ॥ శ్రీరా ॥ స్వాధిష్ఠానముమీఁది స్వామియెవరమ్మా । ఆస్వామి । స్వాధిష్ఠానమునభా । షాధీశుఁడమ్మ ॥ శ్రీరా ॥ మణిపూరకమందుండే । మహానియ్యుఁడెవరే ॥ అమ్మహా ॥ మణిపూరకమందున్నది । మాభర్తగదవె ॥ శ్రీరా ॥ సతియునాహతమందలి । సరసుఁడెవరమ్మ ॥ ఆసరసు ॥ అనా । హతచక్రమందుగౌరి । పతిగాదటవమ్మ ॥ శ్రీరా ॥ చెలియవిశుద్ధమందు । నిలిచినదెవరే ॥ యందునిలిచిన ॥ మదిఁ । జెలఁగివిశుద్ధమందు । జీవాత్మగదవె ॥ శ్రీరా ॥ ఆజ్ఞేయమందుండే । దతఁడెవ్వరమ్మా ॥ అల్లత ॥ ఔ । నాజ్ఞేయమందుఁబర । మాత్మగదవమ్మా ॥ శ్రీరా ॥ ఆఱుచక్రంబులకవలయేమమ్మ ॥ వీనికవల ॥ ఈ । యాఱింటిపైనసహ । స్రారమోయమ్మ ॥ శ్రీరా ॥ కోరియటుఁజేరుటకు । దారియేదమ్మ । చాయ । దారి ॥ ఆ ॥ దారిదెలిసినవారేధన్యులోయమ్మ ॥ శ్రీరా ॥ ఆదారినరిగిననాదామేమమ్మ ॥ ఆనాద ॥ ఆనాదమేప్రణవనినాదామోయమ్మా ॥ శ్రీరా ॥ నాతియచ్చోపెల్గేభాతియేమమ్మ । ఆభాతి ॥ ఆ । భాతియెకనుమాసో । జ్యోతిగదవమ్మ ॥ శ్రీరా ॥ కాంతికిఁబైనున్నకాంతయెవరమ్మ ॥ ఆకాంత ॥ ఓ । యింతిరోయదెముక్తికాంతగదవమ్మా ॥ శ్రీరా ॥ తరుణితోనెనసినపురుషుఁడెవరమ్మ ॥ ఆపుషు ॥ మైల । వరపువేంకటశివ । గురువరుఁడమ్మ ॥ శ్రీరా ॥ చేరిసద్గురుపూజజేసెదెవరమ్మ ॥ పూజజేసే ॥ తా । ళ్లూరినారాయణాఖ్యుఁడుగదవమ్మ ॥ శ్రీరా ॥

కాంభోజి రాగము ॥ అటతాళము.

మాయకులోనైనీ । పాయమంతయువృథా । చేయఁగమేలుగాదోయిపోవోయీ । పేయిదశాంతర । స్థాయియైనగురు । రాయునిఁగొల్వఁగ । రాదానాతోవాదా ॥ మాయ ॥ వేడుకతోడనీ । యీడుబాలకుల । జోడుగూడియాట । లాడికొన్నాళ్లు । జేడెలకౌగిళ్లఁ ।

జేరిమారుని కేళిఁ ॥ గూడిక్రీడింపఁగఁ గొన్నాళ్లుచనియెను ॥ మాయ ॥ దారపుత్రసహా । దరబంధుహితపరి । వారముతెల్లనా । వారనితె లుపుచుఁ । జేరుక్రిందిప్రతిమ । తీరునననయమా । భారముసీపైనఁ । బడినట్లుకొన్నాళ్లు ॥ మాయ ॥ ఇటువంటిదశలుని । ష్పటికెన్నిపో యెనో । తటుకుననింకమీఁ । దటనెన్నికలవో । కటకట తెలిసియుం । తటమైలవరపువేం । కటశివగురునిచ । క్కటికేగిషనరాదే ॥ మా యకులోనైనీ ॥

బేహాగ్ రాగము ॥ ఆదితాళము.

కనుఁగొనరాదా । కనుపించలేదా । కనువానిమీఁద । నణు రూపెకాదా ॥ కను ॥ సందియమెందు । కందఱియందు । డెందిపె ల్గొందు । చిన్మయునిందుఁ ॥ గనుఁగొ ॥ అహముసుమాని । అతిభక్తి బూని । దహరముపైని । విహరించువానిఁ ॥ గను ॥ వివిధేంద్రియ ములఁ । దవిలితద్విషయముల । వివరించువాని । శివగురుఁడేయ ని ॥ కనుఁగొ ॥

సావేరి రాగము ॥ ఆదితాళము.

మహిమదెలియఁదరమా । గురుమహిమ । బహుజన్మార్జిత । పాపములడఁచిన । మహానియ్యోండగు । సద్గురువర్యుని ॥ మహి ॥ త్రి గుణంబులునులిపి ॥ చెవిలో । నిగమార్థముదెలిపి । ముగురుమూర్తుల కు । మూలమైనయా । త్రిగుణాతీతుని । నగుపరచినగురు ॥ మహి ॥ జన్మభయముబాపి । పర । చిన్మూర్తినిజూపి । సన్మార్గంబున । సంచ రింపుమని । సన్మానించిన । సద్గురువర్యుని ॥ మహి ॥ త్రివిధకరణ ములను । దత్కృత । త్రివిధకర్మములును । దవులకకాంచుచుఁ । బ్రవి మలుఁడగుమై । లవరపువేంకట । శివగురువర్యుని ॥ మహి ॥

యమునాకళ్యాణి రాగము ॥ అటతాళము.

జేశకునితోటిసరి । దేవుఁడెవరె ॥ మనదేశ । ఉప । దేశము సఁగినపర । మేశుఁడితఁడే ॥ మనదేశ ॥ ఆశలనుబాశములు । నాశన

ముజేసిపంచ । కోశములఁద్రోసిస్వప్ర । కాశముడాసిచూపు ॥ దేశ॥
పుట్టిగిట్టుటలను । నట్టిభయమట్టితుద । ముట్టఁబోఁగొట్టిచే । పట్టి
బ్రోచినట్టిఘన ॥ దేశ ॥ మాయామయజాయాసుత । కామేంద్రియ
వాయుసము । దాయమునుబాయుసమ । పాయమునెఱిఁగించిన ॥ దేశ॥
మందులందఱునభి । నందించినసందించిన । డెందమునసందియము ।
నొందకానందమొందు ॥ దేశ ॥ పొంచిలోమించివిహా । రించురిపు
సంచయముఁ । ద్రుంచికృపయుంచిపర । మెంచికనుపించునున ॥దేశ॥
వ్యక్తియాసక్తికడు । యుక్తిపదభక్తిగల ॥ భక్తులకుముక్తివి । ధ్యుక్త
ముగరక్తినిడు ॥ దేశ ॥ వాశిగనునారాయణ । దాసునకుదోసములు ।
బాసిపోఁద్రోసిదయ । చేసిచిద్విలాసుఁడగు ॥ దేశ ॥ కింకరులశంకల
ను । బొంకముగమాన్పియక । శంకుడగుఁమైలవర । వేంకటశివవర ॥దేశ
కునితోటి ॥

పంతువరాళి రాగము ॥ అటతాళము.

బట్టబయలైయున్నదదిగోరా । పరమాత్మనీలో । బట్ట । బట్టబయలైయున్నదదిగో । పిట్టపల్లములనకనంతటఁ । జుట్టుకొనిమనుమొదలుకొనియిూ । వట్టివరకునుదట్టమైతాఁ । జట్టుఎలెసేకదలకున్నదిరా । అదిలేనిచోటే । తట్టుజూచినలేకయున్నదిరా । జగములజోలి। పెట్టుకోకనుపాదుకొన్నదిరా । యెన్నాళ్ళకైనను । బుట్టుచావులఁబోరయకున్నదిరా । వట్టియాశలువదలుకొనియిూ । గుట్టుదేశకవరునిచేతను । దిట్టముగఁదెలిసినసుపారము । ముట్టవచ్చునునిశ్చయంబుగ ॥బట్ట॥ సందుగొందులుదూరియున్నదిరా । బాహ్యాంతరంబుల । ముందువెనుకనునిండియున్నదిరా । యింపునందనుసందియములే । కెంపుఁజూచిననందెకలదై । యుందిదీనిఫసంచుదెలియఁగ । మందమతులకునందమగునా । ముందుగురుపదసేవజేయకను । కామాదివైరులఁ । గుందియవతలఁదీసిపేయకను । వివరించియింద్రియ । బృందములతోఁబొందు

రోయకను । జీవేశ్వరైక్యా । నందపరుడైకనులుమూయకను । బొం
దుమీఱసనందనాది ము । నీంద్రవందితమైయఖండా । మందమైవెలుఁ
గొందుతత్త్వము । విందుగాఁగనుఁగొనెడువారికి ॥ బట్ట ॥నిండనిబిడం
బగుచునున్నదిరా । యేచాయఁబోయిన । నండచాయకినంటియున్నది
రా । ఎండమావులవంటియీబ్ర । హ్మాండభాండములన్నితనలో । నుం
డినసువిలయంబునొందిన । నొండుగురుతైయుఁగంగలేకన ॥ ఖండమైరం
జిల్లుచున్నదిరా । సూర్యాగ్నిహిమకర । మండలంబులదూరియున్నదిరా ।
తనకంటెనిఁకవే । ఱొండువస్తువలేకయున్నదిరా । మాహాత్ములకుఁ
దా । నుండియునుగనుపించకున్నదిరా ॥ ఖండితంబుగమైలవరవేం ।
కటశివాఖ్యగురూత్తముఁడుదా । దండిగనునారాయణాహ్వయ । దా
సుకెఱిఁగించినపదార్థము ॥ బట్ట ॥

నాదనామక్రియ రాగము ॥ ఆదితాళము.

రాదురాదురాదు । సద్గురునికరుణ ॥ రాదు ॥ ద్వాదశసంవ ।
త్సరశుశ్రూషలు । సాదరమతితో । సలుపకగురుకృప ॥ రాదు ॥ త
నువునుమనమును । ధనమునుదనకును । వినయంబునన । ర్పణచేయ
కఁగృప ॥ రాదు ॥ అంగస్థలభా । వాత్మశేవలు । ప్పొంగుచుఁజేయ
కఁ । బూర్ణమైనదయ ॥ రాదు ॥ దినదినమునుసా । ధనచతుష్టయం ।
బనుసంపదలే । నట్టివారిపై ॥ రాదు ॥ ఈషణములపై । నీషణ్మాత్ర
ము । ద్వేషింపనియా । దోషులపయిదయ ॥ రాదు ॥ ధరనారాయ
ణ । దాసునివలెనన ॥ వరతముఁగొలువని । వారిపయినదయ ॥ రాదు ॥
శ్రవణత్రయమును । సాధింపకమై । లవరపువేంకట । శివగురునకుద
య ॥ రాదు ॥

కాంభోజి రాగము ॥ అటతాళము.

సుదతులారయాంపో । జ్యోతిరూపముగనులఁ । ఝూడరమ్మా ।
విదితముగనాత్మ । యిదియనిభావించి । వేడరమ్మా ॥ సుద ॥ సద

మలముగశుద్ధ । స్ఫటికసంకాశమై । పొదలెనమ్మా । ఘనివిధముల మ్రోయు । ప్రణవనినాదము । ల్లడియేనమ్మా ॥ సుద ॥ నీలతోయద మధ్యా । న్నీతవిద్యుల్లేఖను । బోలునమ్మా । చాలసూక్ష్మసుషుమ్నా నాళములోపలఁ । గ్రాలునమ్మా ॥ సుద ॥ అండపిండాండబ్రహ్మాం డభాండముల । నిండెనమ్మా । ఛండాంశచంద్రాగ్ని । మండలముల నడుమ । నుండునమ్మా ॥ సుద ॥ శ్వేతరక్తకృష్ణా । సితపీతవర్ణస । మేతమమ్మా ॥ భూతలముఖపంచ । భూతములకునున । తీతమ మ్మా ॥ సుద ॥ రంగుగంగాస । రస్వతియమునల ॥ సంగమమ్మా। పొంగుచువీక్షించు । పుణ్యాత్ములకునంత । రంగమమ్మా ॥ సుద ॥ అం దరిలోఁబ్రత్య । గాత్మరూపమునవె । ల్గొందునమ్మా । అందముగన దిమె । పొందుగసచ్చిదా । నందమమ్మా ॥ సుద ॥ సాక్షాద్వేంకటశి వసద్గురుకృపచేఁబ్ర । త్యక్షమమ్మా । అక్షయముగనారా । యణదా సునకునంత । ర్లక్ష్యమమ్మా ॥ సుదతులార ॥

ముఖారి రాగము ॥ ఆదితాళము.

లేనేలేముగదా । దృశ్యము । కానేలేదుగదా ॥ భూనీరాదిక । భూతజాలని । ర్మాణమైనయీ । నానాజగములు ॥ లేనే ॥ మాను గరజ్జువు । లోనఁదోచియును । గానఁగఁబోవఁద్రి । కాలంబులఫ ణి ॥ లేనే ॥ నిండుదాహమున । నీరనిభ్రమసిన । నెండమావులం । దె ప్పటికుదకము ॥ లేనే ॥ శుక్తివెండియని । చూచిభ్రమసితన । యుక్తి తోడఁగన । నొప్పుగరజతము ॥ లేనే ॥ ఎండుమొద్దుపురు । షుండని చూచియు । నండజేరినిజ । మరసినమనుజుఁడు ॥ లేనే ॥ ధరవేంకట శివ । గురువరబోధిత । పరమార్థముద । ప్పఁగనొండేమియు । లేనే॥ అరయఁగనారా । యణశర్మకుగో । చరమగుబ్రహ్మ । తరమగుభు వనము ॥ లేనే ।

రేగుప్తి రాగము ॥ ఆదితాళము.

ఏమిలేదనియనెనే । సద్గురుఁడింక ॥ నేమిలేదని ॥ ఏమిలేదని యనె । నేమానినీవణి । యీమహాలంలేనిగ । త్రైరిగేశరీరము ॥ యేమి ॥ చిత్తమునందునన్య । చింతనమానుమింక । యేత్తైఱఁగునఁజూడ । నుత్తరీబట్టబయలు ॥ యేమి ॥ లోలతమీఱఁగల । లోఁదోచేశరీరాలు । యెలాగోయాలాగే । యేలభ్రమసెదవింక ॥ నేమి । ప్రత్యక్షముగఁగను పట్టుచునుండునట్టి । సత్యబ్రహ్మమునందు । నిత్యముగాఁజగము ॥ యేమి ॥ అట్టేవ్యాపించియున్న । బట్టబయలులోన । మొట్టమొదటజగము । వుట్టనేలేదుకనుక ॥ యేమి ॥ కోరికటీరెఁడా । శ్లూరినారాయణాఖ్య । యారూఢజ్ఞానివైతి । వహానీయందులోప ॥ మేమి ॥ సంకల్పమే లేదు । యింకేమిమాటలని । కొంకకమైలవరపు । వేంకటశివగురుఁ ॥ డేమి ॥

కాపీ రాగము ॥ అటతాళము.

పాదములేనమ్మితినమ్మితి ॥ దివ్య ॥ పాదము ॥ పాదములార్తిని । ర్భేదములపహృత । ఖేదములత్యంత । మోదములగుగురు ॥ పాద ॥ వరసుషుమ్నాంతర । వాసమైఖళఖళ । మెరయుముక్తినిగూడి । మురియుసద్గురుదివ్య ॥ పాద ॥ శ్రుత్యంతములయందు । నత్యంతముగ వెల్గు । ప్రత్యగాత్మనుదెల్పు । ప్రజ్ఞానఘనగురు ॥ పాద ॥ ధరణితాళ్లూరికృష్ణ । దాసునిహృదయమం । దిరుఁడగుశ్రీమైల । వరపుశివగురు దివ్య ॥ పాద ॥

అసావేరి రాగము ॥ త్రిపుటతాళము.

మగువరోసద్గురిని । మహిమలన్నియుఁదెలియ । మందమతులవశమా ॥ సగుణనిర్గుణసారమెఱుఁగఁగ । సత్తుచిత్తులజాడదెల్పుచు । నిగమవేదితనిత్యపదమును । నిర్మలంబుగఁదెల్పునమ్మ ॥ మగు ॥ నిర్ణయింపఁగరాని । నిజవస్తువెఱిఁగించి । నిఖిలమునీవనుచును ॥ వర్ణభే

డముమాసునసుచును । గర్వమందనఁబూర్ణభావము । నిర్వయంబు గఁడెలిపితానును । బూర్ణుఁడైవిహరించుఁజెలియ ॥ మగు ॥ అపరో క్షవిజ్ఞాన । మానందభావము । లుపమునెఱుఁగఁదెల్పుచు । జపతపం బులునెన్నిచేసిన । జన్మమెత్తకఁబోవనివ్వవు । చపలమేటికిసూక్ష్మదృ ష్టిని । జాడఁజూడుమటంచుఁబల్కును ॥ మగు ॥ పొంకముగశివ ।పూ జఫలముచేత । వేంకటశివయోగికిఁ । గింకరత్వముఁబూనిభక్తిని । గొంకులేకనుకృష్ణదాసుఁడు । శంకలన్నియుఁదీరితానే । శంకరుండై చెలఁగెవినవే ॥ మగువరో ॥

ముఖారిరాగము ॥ అటతాళము.

ఎంతోవింతమేమనందుఁ । జింతింపసద్గురుఁబొందు । వింత గఘోరమధ్యమందు । వేదసారమైయుండు ॥ యెంతో ॥ కానవ చ్చుకన్నులచాయ । లోనఁజూడవెన్నెలాయ । జ్ఞానోదయమైనదా య । జ్ఞానజ్ఞేయాతీతమాయ ॥ నెంతో ॥ నేతినేతివాక్యముల । నిర్ణ యింపమాయజాల । మేతిరైపోయెనోచాల । నేమిచెప్పుదట్టిలీ ల ॥ యెంతో ॥ ఓంకారమాలించుటాయ । వ్యోమవీధినుండుటాయ । వేంకటాఖ్యవెలయుటాయ । శంకలన్నితీరుటాయ ॥ నెంతో ॥ అం తేవాసికృష్ణుఁడాయ । నంతరంగభక్తిజేయ । సంతసించిగురునిదా య । సద్గతికాధారమాయ ॥ నెంతో ॥

మధ్యమావతి రాగము ॥ అటతాళము.

ఏమిచేతుగదవే ।శ్రీగురురాయ ॥ యేమి ॥ ధీమసంబునదిడ్డి వాకిలిఁ । దీసిమెల్లనవత్తమంటె । పాముపలెనేదారికడ్డము । పండు కొన్నదిపాపిమాయ ॥ యేమి ॥ మాయమాయమాయనే । శ్రీగురు రాయ । మాయలేనిదాయనే । కాయములెన్నైననెత్తి ।కష్టమొందు చునుండుఁగాని । చేయరానిపనులుమాని । చెలఁగినిన్నుఁగలిసియుం

డ ॥ చేమి ॥ అండమందుఁగంటిని । బ్రహ్మాండమంత । పిండమందుఁగంటిని । రెండుమూఁడునొకటియగుచు । గుండుదిరిగియుగోప్యమైన । పుండరీకములోననిన్నుఁ । బూజచేయనియ్యదింక ॥ నేమి ॥ సంకటముఁదీరెను । నిశ్శంకయగుచు । శంకలెల్లఁబాసెను । వేంకటశివయోగికృపను । జంకుదీరెనుకృష్ణదాసుఁడు । అంకలిగాదింకనతఁడు । నజునివిద్యకునధికుఁడాయను ॥ యేమిజేతుగదవే ॥

ఏలపాట ॥ అటతాళము.

శ్రీగురుమూర్తిపాదప । రాగముశిరముసోక । సాగిలిమ్రొక్కి—నఁజాలును ॥ ఓభక్తులారా ॥ వేగమేపాపములడఁగును ॥ ఎన్నిజన్మములకైనఁ । దన్నుఁదానుఁదెలిసికొన । కున్నముక్తిజెందవచ్చునె ॥ఓభక్తులారా॥ యెన్నదగినమార్గమదియేను॥ మతములన్నియొకటిచేసి । మమతలన్నితెగఁగోసి । సతిసుతాదులనుబోఁదోసి ॥ ఓభక్తులారా॥ అతులితసద్గతికిఁజేరుఁడీ ॥ జపముతపములెల్లమాని। యెపుడుసద్గోష్ఠినిబూని । యుపనిషదర్థముదెలియుఁడీ ॥ ఓభక్తులార ॥ కపటకృత్యములువదలుడీ ॥ చేరువమైయున్నముక్తి । దారిదెలియనేరకసం । సారవార్ధిఁదుచుండిన ॥ ఓభక్తులార ॥ పారముముట్టఁగవచ్చునే ॥ పంచకోశములకునవలఁ । బంచవన్నెలకునడుమ । మించువలెవెలుఁగుచుండును ॥ ఓభక్తులారా॥ కాంచిదానిమర్మమెఱుఁగుడీ ॥ ఘట్టిగదేహత్రయము । వట్టిదిలేదనిలోని । గుట్టుగురుముఖమునఁదెలిసితే ॥ ఓభక్తులారా ॥ బట్టబయలైకానుపించును ॥ పొంకముగనుమైలవరపు । వేంకటశివయోగీంద్ర । కింకరులైయున్నవారికి ॥ ఓభక్తులారా ॥ శంకలెల్లఁదీరకుండునే ॥ కూరిమితోడఁదాళ్లూరి । నారాయణదాసబోధ। జేరియాలించినవారికి ॥ ఓభక్తులారా ॥ సారమైనపదవిగలుగును ॥

మానసపూజావిధానము.

——.()·——

హిందుస్థానికాపీ రాగము ॥ అటతాళము.

రమ్మనితోడుకొని । రాగదే గురునింక ॥ రమ్మని ॥ సమ్మతితో మెంత । సద్గురునిచెటికి ॥ రమ్మని ॥ పలుకులకందకను । దలంపులంజెందకను । వెలిగెడుబ్రహ్మమును । జెలంగుచుంగాంచు గురు ॥ రమ్మని ॥ మాయలొంగలయక । మాటికిభ్రమయకం । గాయమునశ్వరముం । గాంగనుగురునిం ॥ రమ్మని ॥ చింతలకరుగకం । జింతలనెంచుంగక । భ్రాంతినిముసుంగక । సంతసమొందుగురు ॥ రమ్మని ॥ పొంకముమీఱనిజ । కింకరచయముల । శంకలుబాపువర । వెంకటశివగురు ॥ రమ్మని ॥

ఆవాహన ॥ శహానరాగము ॥ ఆదితాళము.

వేంచేసెనమ్మయెంతో । వేడుకతోడగురుండు ॥ వేంచేసె ॥ సంచితాగామికర్మ । సంచయమునద్రుంచ ॥ వేంచేసె ॥ నిజపాదపద్మయుగళ । భజనజేసెటివారి । వృజనములడంచివైచి । సుజనులంజేయుటకు ॥ వేంచేసె ॥ విశ్వముసకలమును । నశ్వరమనుచనుజీ । వేశ్వరైక్యముందెల్పి । శాశ్వతపదవినొసంగ ॥ వేంచేసె ॥ కృపతోడశిష్యులకుం । జపలగుణములడంచి । యుపనిషదర్థమును । సుపదేశమొనరింప ॥ వేం ॥ కింకరజనులమనో । పంకములార్పంగని । శ్శంకుండైమైలవరపు । వేంకటశివగురుండు ॥ వేంచేసె ॥ పాయకందాళ్లూరినా । రాయణశర్మహృదయ । తోయజాతమునందుం । దోచుచునుండుగురుండు ॥ వేంచేసె ॥

ఆసనము ॥ ఆనందభైరవి ॥ ఆదితాళము.

శుద్ధాసనమునొసఁగరమ్మ । పరి । శుద్ధాంతఃకరణులగుచు । శుభముగసద్గురునకు ॥శు॥ పంచకోశవిలక్షణునకు । బ్ర । పంచాతీతునకుసర్వాత్మునకు । పంచ । పంచతత్త్వస్వరూపకునకు । భూతఁ పంచకేంద్రియవిషయ । పంచకవ్యాపకునకు ॥శు॥ అత్యంతముక్తిదాయకునకు । నిత్యా । నిత్యపదార్థవివేకునకు । నిజ । భృత్యమానసరంజనునకు ॥ శుద్ధ ॥ ప్రత్యగభిన్నపూర్ణబ్రహ్మవలోకనునకు ॥శు॥ అరిసముదాయనివారునకు । నారా । యణదాసహృదయసంచారునకు । పరా । త్పరునకమితదయాళునకు । మైల । వరపువేంకటశివగురువరేణ్యునకు ॥శుద్ధాస॥

పాద్యము ॥ శంకరాభరణము ॥ అటతాళము.

పాద్యమివరమ్మ । సద్గురునకుఁ । బాద్య॥ పాద్యమివరమ్మయో । పంకజాక్షులార । ఆద్యంతరహితున । కానందమునవిపుడు ॥ పా ॥ మందారచంపక । మాధవీపున్నాగ । కుందకరవీరాది । కుసుమాన్వితంబుగఁ॥బాద్య॥ ఘనసారపాటీర । కర్పూరవాసిత । ఘనతోయములుఁ దెచ్చి । కడువేడ్కతోడుత ॥బాద్య॥ ధరనునారాయణ । దాసనన్నుతమైల । వరపువేంకటశివ । గురునిపాదములకుఁ ॥బాద్యమివరమ్మ॥

అర్ఘ్యము ॥ ముఖారిరాగము ॥ ఆదితాళము.

గురునకర్ఘ్యమిడరే । శ్రీగురు । వరునకర్ఘ్యమిడరే । పరమభక్తితో । భావమలరనఘు । హరునకర్ఘ్యమిడరే ॥గు॥ మంగళకరముముగను । యమునా । గంగోదకములను । బంగరుకలశము । లంగడువేడ్కఁజె । లంగఁదెచ్చితగను ॥గు॥ స్థిరముగమైలవర । వేంకట। శివగురుయోగివర । కరతలమందునఁ । బరిమళసుమసం । భరితజలముతోను ॥గురునకర్ఘ్యమిడరే॥

ఆచమనీయము ॥ ఝంఝూటి ॥ అటతాళము.

శుద్ధాచమనమాచరా । శ్రీగురురాయ ॥ శుద్ధా ॥ శుద్ధాచమనమాచ । రేద్ధచరితసుప్ర । సిద్ధానందరూపకా ॥ సద్గురురాయ ॥ శు ॥ హిమవారిమిశ్రిత । విమలశీతలజల । మమరఁదెచ్చియిచ్చెద ॥ సద్గురురాయ ॥ శు ॥ కారణాచార్యతా । ళ్లూరినారాయణ । చారుహృత్సంచారణ ॥ సద్గురురాయ ॥ శు ॥ దురితనివారణ । పరమపావనమైల । వరపువేంకటశివాఖ్య ॥ సద్గురురాయ ॥ శుద్ధాచమనమాచరా ॥

శోభనపాట ॥ సౌరాష్ట్రరాగము ॥ ఆదితాళము.

వైభోగంబుగవరుసదీరి । వేభంగులగురువీరునకు । శోభనమనుచుమదేభగామినులు । ప్రాభవమతితోఁ । బాడగను ॥ శుభశోభనే । శోభనమే ॥ స్వానుభవముచేసజ్జనులు । మానసపంకజమధ్యమున । మానితముగవేమఱుఁగనుఁగొనుచును । నానందించేయాత్మునకు ॥ శుభశో ॥ వ్యష్టిసమష్టిమయంబైన । దృష్టప్రపంచము । దీసివేసె । స్పష్టముగాభక్తాభీష్టములొసఁగెటి । యష్టాంగయోగాభ్యాసునకు ॥ శుభశో ॥ ధారుణీతలమునఁదాళ్లూరి । నారాయణాఖ్యుఁడనారతము । ధీరుఁడైకొలిచినదివ్యజ్ఞానము । సారెఁకుదెలిపినసరసునకు ॥ శుభశో ॥ క్షరతత్వమునకుసాక్షియగు । పురుషునకునుదాఁబరుఁడగుచుఁ । బురుషోత్తముఁడనఁబఱఁగినశ్రీమైల । వరవేంకటశివగురునకును ॥ శుభశోభనే ॥

తలఁటుపాట ॥ శంకరాభరణరాగము ॥ ఆదితాళము.

శ్రీగురువరధీరా । ఆగమసువిచార । యోగానందవిహారా । రాగద్వేషవిదూర ॥ శ్రీగురు । పంచవన్నెలుగల । పళ్లెరంబులుబూని । పంచశక్తులుహార్తి । పాటలువాడుచుండ ॥ శ్రీగు ॥ ప్రేమతోస

హాసాశ్రిగ । పీఠముపైముక్తి । కామినితోడఁగూడి । కడఁగికూర్చుండఁజే సి ॥ శ్రీగు ॥ ఆనందామృతసార । మునెడుసంపెగనూనె । మానసాంగనచేతఁ । బూనితలయంటఁగను ॥ శ్రీగు ॥ భేరీమృదంగవేణు । వీణాదిదశవిధ । చారువాద్యములు । పారముగమ్రోయుచుండ ॥ శ్రీగు ॥ అఖిలలోకములవా । రాద్వారమందుఁజేరి । సుఖముగనివసించి । చూచుచుండిరిప్రీతి ॥ శ్రీగు ॥ మాభాగ్యవశమున । శోభాయమానముగ । నీభక్తవరదుని । నిపుడువీక్షింపఁగలిగె ॥ శ్రీగు ॥ ఇంద్రియలోలుల కు । నీమహానియ్యుని । సందర్శనముజేయ । సాధ్యముగాదుసుమ్మి ॥ శ్రీగు ॥ చిత్తచపలతచేత । నుత్తజగమునునమ్మి । మత్తులగువారికి । మహిమదెలియఁగరాదు ॥ శ్రీగు ॥ ధరనునారాయణాఖ్య । దాసమనోంబుజ । వరవాసశ్రీమైల । వరపువేంకటశివ ॥ శ్రీగు ॥

నలుగుపాట ॥ ఆదితాళము.

నలుగిడరమ్మగురు । నాథునకింతులార ॥ నలు ॥ నలువందభ క్తహృదయ । నలినసంచారునకు ॥ నలు ॥ రంగులుగల్గుమధ్య । రంగమధ్యమునందు । బంగారుపీఠమునఁ । బఱఁగఁగూర్చున్నగురున కు ॥ నలు ॥ జననమరణములను । ననుమానమేమిలేక । మనుచుని శ్చంకుడైన । మహానియ్యుఁడున్నచోట ॥ నలు ॥ క్షుత్పిపాసలులేక । సత్పాత్రమైనట్టి । చిత్పథమునవెలయు । సత్పురుషునకిపుడు ॥ నలు ॥ శోకమోహములను । జోలియేమియులేక । ఆకాశాతీతుఁడైన । యోగా త్ముఁడుండినచోట । నలు ॥ పాయకదాళ్లూరినా । రాయణశర్మ హృదయ । తోయజవాసుఁడైన । మాయాతీతునకిపుడు ॥ నలు ॥ పం కజపాణులార । పొంకముమీఱఁగని । శ్శంకులైమైలవరపు । వేంకట శివగురునకు ॥ నలుగిడ ॥

స్నానము ॥ ఆదితాళము.

స్నానమాచరింపుగురువరా । సద్భక్తవరద ॥ స్నాన ॥ స్నా నమాచరింపవేడ్క । పానిపేమహానుభావ । జ్ఞానరూపకించిదుష్ణ । నై

నశుద్ధజలములిత్తు ॥ స్నాన ॥ శ్రీకరంబుగనుశరావతీ । నేత్రావతీ । త్రి
లోకపూజ్యమగుసరస్వతీ । ప్రకటముగసింధుగంగా । బ్రహ్మపు
త్రనర్మదాపి । నాకనీముఖనదులజలము । మీకువేడ్కఁదెచ్చియి
త్తు ॥ స్నాన ॥ భాసురచిద్విలాససుందరా । నారాయణాఖ్య । దాస
హృదయజలజమందిరా । వాశిమీఱఁగనుమైల । వరపువేంకటశివా
ఖ్య । దేశికేంద్రపుణ్యనదుల । తీర్థములనుదెచ్చియిత్తు ॥ స్నాన॥

పంచామృతస్నానము ॥ భైరవిరాగము ॥ రూపకతాళము.

పంచామృతస్నానముగా । వించరెగురుదేవునకును ॥ బంచా ॥
పంచాశద్వర్ణరూప । ప్రణవాత్మునకునుముదమునఁ ॥ బంచా ॥ శ్రీ
రంజిలఁగపిలధేను । క్షీరంబులుదధిఘృతమును । సారంబుగమధుశ
ర్కర । నారికేళఫలసారము । వేరుగఁగొనిమైలవరపు । వేంకటశివ
గురువగునకు । నారాయణదాసాత్మవి । హారునకును । గడుముదము
నఁ ॥ బంచామృత ॥

వస్త్రము ॥ శంకరాభరణరాగము ॥ ఆదితాళము.

జరీవస్త్రములుధరింపవే । గురు । వరేణ్యకలుషముహరింపవే ।
నిరంతరముశుభ । కరంబుగనువే । గిరంబెశిష్యుని । కరంబులిచ్చి
న ॥ జరీ ॥ మనంబురంజిలఘనంబుగ । నను । దినంబుగడుశోభనంబు
గ । ననర్ఘమగుపట్టు । బనారసులుకాం । చనాభమగుశా । లునా
మలునుసుంచి ॥ జరీ ॥ కరంబుశోభాకరంబులై । శ్రీకరంబులైమృదు
కరంబులై । పటంగుపీతాం । బరంబులతిభా । సురంబులగును । త్త
రీయములువెండి ॥ జరీ ॥ నవీనమైనవిధ్యవంబుగ । ని । త్తువేగఁగొ
నువైభవంబుగ । ప్రవీణవరనా । రాయణకవిహృ । న్నివేశవేంకట।
శివాఖ్యగురువర ॥ జరీ ॥

జన్నిదము ॥ సౌరాష్ట్రరాగము ॥ చాపుతాళము.

యజ్ఞోపవీతమర్పింతు । నేను । యజ్ఞస్వరూపుసేవింతు ॥యజ్ఞ॥
కనకసూత్రాన్వితంబైన । ము । క్తాఫలవిరాజితంబైన ॥ యజ్ఞ ॥ నారా

యణాఖ్యదాసునకు । మోక్షు । మారూఢినిచ్చు పరమునకు ॥ య ॥ వ
రపరబ్రహ్మరూపునకు । మైల । వరపు వేంకటశివాఖ్యునకు ॥ య ॥

గంధము ॥ ముఖారి రాగము ॥ ఆది తాళము.

పరిమళగంధమలందరమ్మా । సద్గురుమూర్తికిఁ ॥ బరిమళ ॥ సు
రుచిరముగుక । చ్చారంబులుగ । ర్పూరమునుగస్తూరి । సరగునఁగల్పి
న ॥ పరిమళ ॥ ఘనసారమును వేయరమ్మా ॥ హిమవారివోసి । ఘ
నముగఁగలియఁజేయరమ్మా । మణిమయచషకం । బునఁగొని తెచ్చి
యు । ననువుగ ఘుమఘుమ । యనివాసింపఁగఁ ॥ బరిమళ ॥ నవమో
హనాంగులార రారే । బహువిధసురభి । ద్రవములన్నియుఁగూర్చుకో
రే । భువినారాయణ । కవినుతుడఁగుమై । లవరపు వేంకట । శివగురువ
రునకుఁ ॥ బరిమళ ॥

నాదనామక్రియ రాగము ॥ ఆది తాళము.

చల్లరమ్మ । సద్గురునిపైనఁ ॥ జల్ల ॥ చల్లరమ్మమీ । రెల్లఁగూడి
శో । భిల్లసుగంధము । చల్లఁగ వేనఁ ॥ జల్ల ॥ ఉల్లంబులురం । జిల్లఁ
జెల్లఁగను । మల్లెమొల్లలును । గొల్లగఁబైన ॥ జల్ల ॥ రాజితముగ పిర
జాజిరసముజ । వ్వాజియుతుతలు । లాజలుపైనఁ ॥ జల్ల ॥ ధరనా
రాయణ । దాసనుతునిపై । నిరతంబునుబ । న్నీరును దెచ్చి ॥ చల్ల ॥ ప్ర
విమలముగమై । లవరపు వేంకట । శివగురుపైగం । ధవడి గొల్లగఁ ॥ జల్ల ॥

పూజ ॥ నాదనామక్రియ రాగము ॥ ఆది తాళము.

పూజసేయరే । సద్గురునిపాద ॥ పూజ । రాజవదనలల । రా
జయోగిపద । రాజీవములను । రాజీవములను ॥ బూజ ॥ చెంతఁజేరరే ।
వేవేగమున । బంతిదీరరె । ఇంతులారమీ । రెంతో ముదమున । వింత
లైనచే । మంతిపువ్వులఁ ॥ బూజ । దీక్షబూనరే । మదిలోననితరా ।
పేక్షమానరే । అక్షులుముడిచియు । నక్షయముగ ధవ । ళాక్షతలను

ప్ర । త్యక్షముగాఁగొని ॥ పూజ ॥ కోరిచూడరే । దాసోహమనిపే ।
మాఱువేడరే । పారిజాతమం । దారకుందజం । బిరతులసిమాలూ
రదళములఁ ॥ బూజ ॥ పెంటనిల్వరే । యరివర్గములనా । జెంటిఁగొ
ల్వరె । అంటినభక్తిని । యుతిముదమునవా । ల్గఁటులారగో । రంట
పువ్వులఁ ॥ బూజ ॥ డాసిప్రీతిగ । నారాయణాఖ్య । దాసురీతిగ ।
దాసానంబులు । గోసతెచ్చిమది । వేసటనొందక । వేంకటశివగు
రు ॥ పూజ ।

ఆభరణములు ॥ శంకరాభరణరాగము ॥ అటతాళము.

ధరియింపరమ్మ । భూషణములు ॥ ధరి ॥ ధరియింపరమ్మ
సుం । దరులారగురునకు । నిరుపమసకలా । భరణములెల్లను ॥ ధరి ॥
అంగుళములను । ఘణిమయమైన । యుంగరములను । అంగనామ
ణులార । యతివేగగళమున । రంగుమీఱఁగనవ । రత్నాలసరము
లు ॥ ధరి ॥ సుందరముగను । బంగరుకటి । సూత్రమింపుగను । డెం
దములంమనా । నందమునొందుచుఁ । గుందనంపుబాజి । బందులు
భుజముల ॥ ధరి ॥ ధరణిఁదాల్గూరి । నారాయణ । దాసునిఁజేరి । క
రుణతోఁదత్వమా । ర్గముఁదెల్పుశ్రీమైల । వరపువేంకటశివ । గురున
కుఁదొడవులు ॥ ధరియింపరమ్మ ॥

ధూపము ॥ రేగుప్తిరాగము॥ ఆదితాళము.

ధూపమాఘ్రాపయామి । శ్రీగురుదేవ ॥ ధూప ॥ ధూపమా
ఘ్రాపయామి । పాపనాశనసంత । తాపదుద్ధారకోప । తాపహార
ణనీకు ॥ ధూప ॥ సర్వజగద్విలక్షణా । మహానుభావ । సతతకటాక్ష
వీక్షణా । సర్వేశసర్వాధార । సర్వాంతర్యామిరూప । నిర్వాణఫల
దయ ॥.నిర్వాచ్యకాలాగరు ॥ ధూప ॥ ధీసాక్షిస్వప్రకాశ । నారా
యణ । దాసమనోనివేశ । వాసిమీఱఁగమైల । వరపువేంకటశివ । దేశి
కవర్యమంచి । వాసనగలసాంబ్రాణి ॥ ధూప ॥

దీపము ॥ ఆనందభైరవి రాగము ॥ అటతాళము.

సందర్శయామి । దీ । పందర్శయామి । పొందుగ సద్గురు । మూ
ర్తిం వామి ॥ సంద ॥ అజ్ఞానతిమిరాప । హారసుధీరా । సుజ్ఞాన దీప
సం । శోభితాకార ॥ సంద ॥ కుందనంపు మేలికుందులయందు । కుం
దరదనలుంచు । కొని తెచ్చిరిందు ॥ సం ॥ ప్రాపిత సాజ్యం త్రివర్తియుత దీప ।
మాపో జ్యోతిరూపయపహృత పాప ॥ సంద ॥ నారాయణాఖ్యహృ
త్సారసవాస । ధీరవ్యస్థానసుస్థితచిద్విలాస ॥ సంద ॥ కరుణాసుధా
నిధే కారణాచార్య । స్థిరధైర్య వేంకటశివగురువర్య ॥ సంద ॥

నైవేద్యము ॥ శుద్ధసావేరి రాగము ॥ రూపకతాళము.

ఆరగించవయ్యా । మున । సారగురువర్యా । యిపు ॥ డార ॥
ఆరగించవయ్య భక్తు । లారసి కొని తెచ్చినట్టి । సారవస్తువులను సా
రె । సారెకు సంపూర్ణముగను ॥ నార ॥ సాదరంబు దోంప । రా । జో
దనపు మసూప । మాదటం గడుం బ్రీతిగం గద । శీదళములయందు నుని
చి । వేదరూప మోదమునని । వేదన గొని తెచ్చితిని దో ॥ యార ॥ కూ
రలూరుబిండ్లు । మంచి । దోరయరటిపండ్లు । జారుం బిండిమిరియం
బులు । జాలినన్ని యప్పడములు । గోరినన్ని వడియములల్ల । పూర
గాయలతిముదమున ॥ నార ॥ మణుగు బూలువడలు । ని । డ్డెనలునూగు
జడలు । ఘనముగ పేలాళిగజిలేబి । ఖజ్జకాయలతిరసములు । దనరం దే
నె తెరలు దినా । దినుసు పిండివంటలివిగో ॥ యార ॥ మధురద్రాక్షగెల
లుం । గడు । మంచి పనసతొళలు । మధుశర్కరము గ్గసుధా । దధిగోఘృ
తములునసేక । విధఫలములు మైలవరపు । వేంకటశివగురువరేణ్య ॥ యార ॥
తీయని నానబాలు । మి । తాయి చెఱకు పాలు । హాయిగంగల మాన్నము
లును । బాయసములు మెంతి పెరుగు । శ్రీయుతముగం దాల్లారినా ।
రాయణదాసొసంగెనివిగో ॥ యార ॥

బువ్వముబంతిపాట ॥ ఆదితాళము.

విజ్ఞానంబనుహరిబువ్వమునకు । విందుజేసెదము । బుధుల
కు ॥ విందు ॥ ప్రజ్ఞావంతులకందఱికినిదిపరమసులభము ॥విజ్ఞా॥ మా
నసతీర్థము । లోనతివేగమె । స్నానముచేయండి ॥ శిరస్నానము ॥
ఆణవకార్మిక । మాయామలముల । నరసికడగండి ॥ విజ్ఞా ॥ సాధన
చతుష్టయమనుఘనవ । స్త్రములుధరించండి ॥ వస్త్రములు ॥ బోధ
వైరాగ్యోపరతులనుభూతిఁబూయండి ॥ విజ్ఞా ॥ రజతతామ్రమువి । నీల
కాంచన । రాజితపీఠముల । వి ॥ రాజిత ॥ నిజహృదయంబులునిండి
యలరఁగనునివసించుఁడువేగ ॥ విజ్ఞా ॥ బ్రహ్మవేత్తలందఱుఁగూడుక
బలసియొకబంతి । కడు ॥ బలసి ॥ బ్రహ్మవిద్వరుఁలెల్లరుగూడుకఁబ్రబ
లుఁడొకబంతి ॥ విజ్ఞా ॥ బ్రహ్మవిద్వర్యులువేడుకతోఁ । బరఁగుఁడొ
కబంతి । మీరు ॥ పరగు ॥ బ్రహ్మవిద్వరిష్ఠులుముదమునఁబాయకనొ
కబంతి ॥ విజ్ఞా ॥ రక్తితోజీవన్ముక్తినిగోరె । భక్తులొకబంతి ॥ గురు
భక్తులొకబంతి ॥ యుక్తాయుక్తములెఱిఁగిన యోగా సక్తులొకబం
తి ॥ విజ్ఞా ॥ అరయఁగశ్రీరాజయోగంబనుశా । ల్యన్నమెవడ్డిం
చి । శాల్యన్నమె ॥ పరమసాత్వికమనుఛాయబేడల । పప్పుజేయిం
చి ॥విజ్ఞా॥ సారెకుశమముఖషట్కంబనియెటి।కూరలుసేయించి॥మం
చికూర॥ఆరూఢంబనుగలమాన్నంబులు। నతివేడ్కతోనునిచి ॥ విజ్ఞా॥
నిత్యానిత్యవివేకంబనునావు । నెయ్యివడ్డించి ॥ ఆవునెయ్యి ॥ నిత్యానం
దంబనుపరమాన్నము । నేర్పుతోవడ్డించి ॥ విజ్ఞా ॥ పంచకోశాతీతం
బనుపంచ । భక్ష్యములమరించి ॥ పంచభక్ష్య ॥ సంచితాగామికర్మలు
దీరె । చారుబెట్టించి ॥ విజ్ఞా ॥ త్రివిధదీక్షలుదీరినవారు । దీవ్రంబున
రండు॥కడుఁదీవ్రం।త్రివిధప్రసాదంబులునాకలి।దీఱఁదినిపోండు ॥విజ్ఞా॥
భాసురముగఁదాళ్లూరినారాయణ । దాసనిర్మితము ॥ హరిదాసా॥వా
సిగస్వప్రకాశాలోకా । భ్యాససాధకము ॥ విజ్ఞా ॥ గురుతరముగవై

లవరవేంకటశివ । గురువరబోధితము ॥ శివగురు ॥ నిరతిశయానంద విభాసితము । నిర్వాణప్రదము ॥ విజ్ఞానంబను ॥

బువ్వముబంతిపాట ॥ అటతాళము.

శ్రీసదాశివబ్రహ్మబువ్వము । ఓసఖిమానసోల్లాసకరము । భాసురచిద్విలాసవైభవము । భక్తిజ్ఞానవైరాగ్యసత్ప్రదము ॥ శ్రీస ॥ ఒనరతనుత్రయనగరిపైన । ఘనసుషుమ్నాంతఃపురములోనఁ । గనకమయకంజసింహాసనమునఁ । దనరమోక్షాంగనఁగూడియున్న ॥ శ్రీస ॥ పంచవర్ణములపీఠములఁ।బంచశక్తులతోడఁగూడి । పంచకర్తలుపజ్జలుదీరి । మించిదశవాద్యములనువినుఁడీ ॥ శ్రీస ॥ పదునాల్గులోకములవారు । పాదాదిమస్తకమువరకు । సదమలచిత్తులైమీరు । ముదమునఁగూర్చుండఁగవలయు ॥ శ్రీస ॥ సుదతిచతుర్వేదములనెడు । కదళీపత్రములెపఱపించి । సదమలోపనిషత్సారమెల్లఁ । బదిలముగహేమపాత్రలనింపి ॥ శ్రీస ॥ నిరుపమమహావాక్యార్థమనెడు । సరససరాజాన్నమెవడ్డించి । గురుకటాక్షమనేసూపమును । బరితృప్తిగనాపైనునిచినారు ॥ శ్రీస ॥ పరమగోప్యమనేయాజ్యమును । భక్తహృత్పుటములఁబదిలపఱచి । సురుచిరాపరోక్షజ్ఞానమనెడు । పరమాన్నముదొప్పలనునిచినారు ॥శ్రీస॥ వర్ణత్రయమనేశాకములు । వరుసగఁదెచ్చివడ్డించినారు । వర్ణాతీతమనేయప్పడము । వడియములువేచివడ్డించినారు ॥ శ్రీస ॥ నవవిధములైనభక్తులనెడు । నవకాయపిండివంటలుగలవు । త్రివిధలక్ష్యములనెడుపచ్చడులు। సవినయభావమనెడుచోష్యమును ॥ శ్రీస ॥ సత్యజ్ఞానానందమయాత్మ । ప్రత్యక్షమనెడుప్రసాదమును । సత్యముగనారగించిమోదించి । నిత్యానందమునొందఁగఁగలము ॥ శ్రీస ॥ అందరానట్టిబువ్వమిదియేను । నాలస్యమేటికిఁకరండు। ఇంమభుజియించినవారికి । నిఁకనుక్షుత్పిపాసలెక్కడివి ॥ శ్రీస॥ అందరికినిదియబ్బునెతలఁప । ననుభవించినవారికిఁగాక ।సందేహవాదు

లకనేక । జన్మములకైననుదొరకునే ॥ శ్రీస ॥ కులమురూపముగోత్ర
సూత్రము । స్థలవిమర్శముచేయఁగవలదు ।వలసినవారలెల్లనురండు ।
వల్లనివారలావలఁబొండు ॥ శ్రీస ॥ ధారుణినారాయణాఖ్య । దాసు
నిరీతినేవేళఁ ।గారణాచార్యుఁనిగొలిచిన।వారికిఁజేరువయగును ॥శ్రీస॥
శంకలేకమైలవరపు । వేంకటశివయోగిపాద । పంకజములర్చించిన ।
కింకరులకుసుకరమగును ॥ శ్రీసదాశివబ్రహ్మబువ్వము ॥

మంచినీరు ॥ రేగుప్తి రాగము ॥ ఆదితాళము.

నీరుగ్రోలుగురువర్యా । భవ । నీరధిఁదేలుచుమయ్యా । నీరు
గ్రోలుమహా । నియ్యరూపజం। బీరసారఘన।సారయుతంబగు ॥ నీరు॥
సకలనదులకునుదిరిగి । యందు । నకలంకోదకమెఱిఁగి । ప్రకటితంబు
గను । భక్తజనులుద । ప్పకఁగొనితెచ్చిన । పరిశుద్ధంబగు ॥ నీరు ॥వి
విధపాత్రములనిర్మ । లాం । బువులనారాయణశర్మ । అవిరళముగమీ।
కర్పించెనుమై । లవరపువేంకట । శివదేశికవర ॥ నీరు ॥

తాంబూలము ॥ బిలాహరి రాగము ॥ అటతాళము.

విడెముసేయుమువేగ । విమలయోగీంద్ర ।కడఁగిభక్తులఁబ్రో
వుకారుణ్యసాంద్ర ॥ విడెము ॥ పచ్చిపోకలుదెచ్చి । పసలవత్తించి।
పచ్చకప్రముఁబూసి । షడఁతులిచ్చెదరు ॥విడె॥ శ్రీకరంబుగఁబండు।
టాకులుదెచ్చి । జోకతోముత్యంపుచూర్ణముంచితిమి ॥ విడె ॥ ఏలకు
లునులవంగాలుజాపత్రి । మేలుజాజికాయమీకునర్పింతు ॥విడె॥ ప్రా
కటముగనునా।రాయణశర్మ।ఆకుమడుపులుగట్టి ।మీకునర్పించు ॥విడె॥
సరగవేంకటశివగురువర్యయివిగో । స్థిరముగపెండిప । శైరముంచం
చితిమి ॥ విడె ॥

నీరాజనము ॥ మధ్యమావతి రాగము ॥ అటతాళము.

నీరాజనమివ్వ । వేరాజవదన । మారాజయోగిశివకార్తికరద
నా ॥ నీరా ॥ మండలత్రయమున । మంగళముగను । నిండిశోభిల్లున

ఖండునకిఁకను ॥ నీరా ॥ రంగుగఁ త్రివేణీసంగమునందు । బొంగివెలుం
గున । సంగునకిందు ॥ నీరా ॥ సూరివరునకాపో । జ్యోతిరూపునకు ।
నారాయణాభిధా । నారాధనునకు ॥ నీరా ॥ సరసీరుహాక్షివే । స
రకశ్రీమైల । వరపు వేంకటశివ । గురునకీవేళ ॥ నీరా ॥

కర్పూరహారతి ॥ శంకరాభరణము ॥ ఆదితాళము.

కర్పూరహారతు । లర్పించరేమీరు । కర్పూర ॥ కర్పూరగంధు
లార । నేర్పుతో గురునకుఁ ॥ గర్పూ ॥ మొనసి త్రికూటపీఠ । మునఁ గ్రి
యాశక్తితోడ । నెనసిచరించుకంజాసనరూపునకునిపుడు ॥ కర్పూ ॥
ఆటపీఠమునందు । ధాటిగజ్ఞానశక్తి । తోటివసించుహేమ । శాటిరూ
పునకిపుడు ॥ గర్పూ ॥ చెలఁగిగొల్లాటపీఠ । స్థళమునయిచ్ఛాశక్తి । న
లరుచుఁగూడియున్న । యారుద్రరూపునకుఁ ॥ గర్పూ ॥ కలయాడ
పీఠమందుఁ । గడువేడ్కనాదిశక్తి । నెలమినిగలిసియున్న । యీశ్వ
రరూపునకుఁ ॥ గర్పూ ॥ రక్తిమీఱఁగబ్రహ్మ । రంధ్రపీఠమునఁబరా ।
శక్తినిగూడియున్న । సదాశివునకును ॥ గర్పూ ॥ నారాయణాఖ్యదా
సా । ధారుఁడైనిత్యనిర్వి । కారుఁడైయున్నశ్రీవేం । కటశివగురున
కుఁ ॥ గర్పూరహారతు ॥

పంచహారతి ॥ బిలావురిరాగము ॥ అటతాళము.

పంచహారతియివ్వరె । గురువరునకుఁ ॥ బంచ ॥ పంచహారతి
యివ్వరే । యంచితంబుగఁగొల్వరే । పంచవింశతితత్వరూపప్ర । పం
చసాక్షికిఁ జంచలాంగులు ॥ పంచ ॥ పదుగురినదలించరే । అయిదుగు
రిని । గుదియించిబంధించరే । గదిమినలుగురినొంచరే । పిదపనాల్గురిఁ
ద్రుంచరే । సదమలంబుగఁగదిసిలోపల । వెదకిపరునకుముదముమీఱఁ
గఁ ॥ బంచ ॥ మండలములమించరే । ఆలోనహృ । త్పుండరీకముఁ
గాంచరే । ఖండమతములడంచరే । కుండలినిబెకలించరే । పండువె

న్నొలబైట వెలుఁగున । ఖండమూర్తికినిండు వేడ్కను ॥ బంచ ॥ తవి
లిచెంతకుఁజేర్చెనే । నారాయణ । కవికోర్కెలీడేర్చెనే । భవభ
యంబులుదీర్చెనే । బంధములుపరిమార్చెనే । భువనిశ్రీమైలవర వేం
కట । శివగురూత్తమునకుధృవంబుగఁ ॥ బంచహారతి ॥

కుంభహారతి ॥ మధ్యమావతి రాగము ॥ ఆదితాళము.

కుంభహారతియివ్వరమ్మ । సద్గురునకుఁ ॥గుంభ॥ కుంభహార
తిని । గురునకునివ్వరె।యంభోజాక్షులు।సంభ్రమమొుంచుచుఁ॥గుంభ॥
అమవసయనెడుచూపువిడిచి । వేవేగమునఁబా । డ్యమియనుచూపుఁ
బోవనడఁచి । విమలంబగుపు । న్నమిచూపునల । క్ష్యముఁజేర్చినగో।
చరుఁడగుపరునకుఁ ॥గుంభ॥ కుడియెడమలనున్నయట్టి । నాడులరెం
టి । విడిచినడినాళమునుబట్టి । కడువడిపైకె। క్కెడువారికిఁగ । స్వ
డుచువెలుఁగున । త్పరమాత్మునకును ।గుంభ॥ మనసుమారుతమొకటి
జేసి । తాళ్లూరినారా । యణదాసుభావిభవములరోసి । ఘనముగఁ
దనహృ । ద్వనజాతంబునఁ । గనుచుండెడువేం । కటశివగురున
కుఁ ॥ గుంభహారతి ॥

మంగళహారతి ॥ ముఖారిరాగము ॥ జంపెతాళము.

శ్రీరాజయోగికినిసిద్ధాగ్రగణ్యునకు। చిన్మయాకారునకచింత్యు
నకును । సారవిజ్ఞాననిశ్చలయోగిచంద్రునకు । నారూఢకారణాచార్యు
నకును ॥ జయమంగళంసదాశుభమంగళం ॥ శివరూపమున మేరుశిఖరి
పైవిహరించి । శేవకాళినిగూడిశుభములొసఁగి । శివశివాయనుశిష్య
సంఘుంబునకునెల్ల ॥ శివజీవులనుదెల్పుశిష్టమతికి ॥జయ ॥ ఈడుజోడు
నులేకయేకమైవెల్గుచును । మూడుమూర్తులకెల్లమూలమగుచు । వాడుఁ
వీడఁనుభేదవాదంబు లెఱుగకనుఁ । గూఢుఁడై విలసిల్లు గురుమూర్తి
కి ॥ జయ ॥ కరుణించితాళ్లూరికృష్ణదాసుకుఁదత్వ । మరలేకబోధిం

చియాత్మఁదెలిపి । నిరతయోగానందనిష్ఠుఁడగుశ్రీమైల । వరపువేంకటశివగురువరునకు ॥ జయమంగళంనిత్యశుభమంగళం ॥

మంగళహారతి ॥ సురటరాగము॥ అటతాళము.

అంగత్రయమునుదా । లంగితుర్యముననే। కాంగిమై నిలిచిమో । హాంగనతో । రంగుమీఱంగనాలింగనమొనరించి ।పొంగుచుండుగురు। పుంగవునకును ॥ మంగళంమంగళం ॥ సద్గురునకుమంగళం ॥ ఒంటిగనిలిచిఈరెండింటినిగెలిచిమూ । డింటినిమీటినాల్గింటిదాటి । జంటనైదింటి నాఱింటి నిగెంటియు । మింటిపైఁదోచు ముక్కంటి రూపునకు ॥మంగ॥ పలుకులకునుబోకఁబలుకులుతాఁగాకఁ । బలుకులతోఁజేరిపలికించుచుఁ।బలుకులకందకఁబలుకిరిఁజెందకఁ।బలుకునిలిచినచోటఁజెలఁగుగురునకు ॥ మంగ॥ ఫాలముననుభూతిమేలుగఁబూసిక । పాలమునను గరముచాలనునిచి । పాలాయముగఁబ్రకృతిజోలిఁబాపిమూల। మోలిఁదెల్పినకరుణాలవాలునకు ॥ మంగ ॥ ఆపదలనుబోడజూపనీకఁదోలి । తాపత్రయంబులరూపుమాపి। యాపోజ్యోతినిదనలోపలఁజూపిన । యాపరమాత్మస్వరూపునకిదిగో ॥మంగ॥ సురుచిరముగనిజచరణాబ్జసేవాత । త్పరులైనశిష్యనికరములకు ।గురుతరముగబోధగరపుచుండుమైల । వరపువేంకటశివగురువరునకును ॥ మంగళం ॥

మంత్రపుష్పము ॥ ఆనందభైరవి రాగము ॥ అటతాళము.

మంత్రపుష్పమునుగైకొమ్ము । బహు । మాన్యచరితసంతతమ్ము ॥ మంత్రపుష్పమునుస । మ్మతమునఁగైకొమ్ము । మంత్రస్వరూపని ।.ర్మలదీపసౌవర్ణ॥ మంత్ర ॥ మొల్లవిరులుజాజిపూలు ।నాగ। మల్లెలుద్రోణిపుష్పాలు । మల్లెకుసుమములు । మాలూరదళములు । దెల్లగన్నేరులు । దెచ్చియిచ్చెదదివ్య ॥ మంత్ర ॥ కూరిమితోఁబూజజేసు ।.తా । ళ్లూరినారాయణదాసు । ఆరూఢిగనుమీకు । నర్పించెభక్తిచేఁ।గారణాచార్యవేం।కటశివగురువర్యా ॥ మంత్ర ॥

ధ్యానము ॥ తోడిరాగము ॥ ఆదితాళము.

నమోనమోగురునాథా । ఓన్నమోనమో వేదశోధ॥నమోన మోగురు । నాథదయాకర। ప్రమోదమానస । పావనచరిత ॥నమో॥ ఇతరముశరణములేము । న । మ్మితినిమిమ్మునింకమీఁదు । సతతము నాదు । ష్కృతమునుదో్రచియు । నతులితముగస । ద్గతినియొసఁ గవె ॥ నమో ॥ కామేంద్రియపరిహారా । నా । రాయణదాసా ధారా । శ్రీయుత వేంకట । శివదేశికవర । ధీయతీతఘన । దృక్స్వ రూపకా ॥ నమో ॥

పునఃపూజ ॥ ఆనందభైరవిరాగము ॥ ఆదితాళము.

సకలోపచారములు, సలుపరమ్మ । మీ । రిఁకనుసద్గురునినుతి, యుంచరమ్మ ॥ సక ॥ పడఁతులారాఛత్రమును, బట్టరమ్మ ॥ మీరు ॥వి డువకఁజామరముఁబూని,విసరరమ్మ ॥సక॥ ప్రతిలేనిసంగీతమును, బా డరమ్మ॥మీరు॥అతిమోదముననృత్యం, బాడరమ్మ ॥సక॥ తులలేనిపాదు కలుదెచ్చి, తొడుగరమ్మ । రత్న । ఫలకసితాందోళికముపైనె, కిరిం చరమ్మ ॥సక॥ వేవేగవేంకటశివగురు,వేడరమ్మ । రాజ । దేవోపచార ములెల్లఁ,దీర్పరమ్మ ॥ సక ॥ నారాయణదాసురీతిఁ, జేరరమ్మ ॥మీరు॥ శ్రీరంజిల్లఁబాదశేవఁ,జేయరమ్మ ॥సకలోప॥

ఏకాంతశేవ.

—:0:—

పానుపు ॥ కాంభోజిరాగము ॥ ఆదితాళము.

పవ్వళించఁగదయ్యగురువర్యా । యోగశయనమునఁ ॥బవ్వ॥ కొ్రవ్వనసుబై । కొన్నవృత్తులఁ ।గవ్వకొనిరా।నివ్వకనువేగఁ॥బవ్వ॥ చాలువేయిస్తంభములన । ద్దాలమంచిమేడలోను । షేలిబంగరుగొలు సులతో పే్రలుచుండిన । లీలస్ఫటికవర్ణహంస । తూలికాతల్పముపైనె

వాలాయముగనున్నముక్తి ।బాలికాకవురింటిలోనఁ ॥ బవ్వ ॥ పంత మునసకలేంద్రియ। పఙ్క్తులనుదద్విషయ । చింతలనుబాఱఁకి । సం తరించియు । నంతర్ముఖముఁజేసివేడ్క ।నంతఃకరణముందుఁజేర్చి । సం తతసహజామనస్క । శాంతయోగశయ్యపైనఁ ॥ బవ్వ ॥ కూరిమితో జాగ్రతను । మీఱియవలస్వప్నమందుఁ।జేరిపిదపదానివ్యా। పారమడఁ చి । కారణమునందుసుప్తి । పారవశ్యమొందిమీఁద । ధీరతతోఁదుర్య మను । జారుపర్యంకముపైనఁ ॥బవ్వ॥ వారితకల్మషమైల । వరవుశ్రీ వేంకటశివ । కారణదేశికవరసం । సారాపారా । పారావారోత్తర ణకర్ణ । ధారశుభకరతాళ్లూరి । నారాయణదాసహృదయ । సార సతల్పముపైనఁ ॥ బవ్వళించఁగదయ్యగురువర్యా॥

లాలిపాట ॥ ముఖారిరాగము ॥ ఆదితాళము.

లాలిలాలి । గురువర ॥ లాలిలాలి ॥ కరు । ణాలవాలభక్తాళి పాలగుణ । శీలలాలి॥లాలి॥ప్రాకటసకలచరాచరలోకాలోకా।లాలి। యి । నేకజన్మకృతవృజనహరణను । శ్లోకలాలి ॥లాలి ॥ కామక్రోధా ద్యరిషడ్వర్గవి । రామలాలి । యి । ద్దామసుషుమ్నాంతఃపురవిలస। ద్ధామలాలి ॥ లాలి ॥ సాక్షాత్సర్వవిలక్షణజగదా । ధ్యక్షలాలి । సు । లక్ష్యలక్షణాంతర్లక్షితత్ర । త్యక్షలాలి ॥ లాలి ॥ సారహీనసంసార బంధహరి । హారలాలి । సువి । చారత్రివర్ణాత్మికసత్వ్రణవా । కార లాలి ॥ లాలి ॥ సద్యోముక్తిదసంతతవిద్యా వేద్యలాలి । యన । వద్య చరితభవరోగనివర్తిత । వైద్యలాలి ॥ లాలి ॥ ఆర్యవినుతసౌకర్యకా రణా।చార్యలాలి । గురు । ధైర్యమైలవరవేంకటశివగురు । వర్యాలా లి ॥ లాలి ॥ నారాయణదాసాంతఃకరణవి । హారలాలి । యా । ధా రాదికషట్చక్రకోణసం । చారలాలి ॥ లాలి ॥

లాలిపాట ॥ ఆనందభైరవి రాగము ॥ అటతాళము.

లాలియనిపాడరమ్మ । లోలాక్షు । లారగుమిగూడరమ్మ। మే ళుగనుజూడరమ్మ । మద్గురుని । లీలఁగొనియాడరమ్మ ॥లాలి॥ కొమ్మ

మూషుపురంబులే । పురములను । గోరియేడంతస్థులే । తొమ్మిదిద్వా
రంబులే । యందునై । దుగురుకావలివారలే ॥లాలి॥ నీలంపుతాపే
డపై । స్ఫటికములనిగ్గయిన మేడగళదు ॥ వాలాయముగదానిలోనో
కతొట్ల। వేలాడుచున్నదమ్మ ॥లాలి॥ దిడ్డివాకిటఁబోయిన । నాతొట్ల।
దివ్యముగఁగనుపట్టునే । యడ్డముగదొంగయొకఁడు । కలఁడందు। నత
నిఁబోఁదోలరమ్మ ॥లాలి॥ ఆతొట్లచక్కదనముఁ । జూడరే । యది
స్వయంభూతమమ్మ । ధాతకైననుదీరునే । యటువంటి । దానిసృ
ష్టించుటకును ॥ లాలి ॥ అందున్నబాలుఁడమ్మ । బ్రహ్మాండ।మంతెల్ల
నుండునమ్మ। సందేహమేలనమ్మ। సచ్చిదానందస్వరూపుఁడమ్మ॥లాలి॥
ఇదివఱకుఁబుట్టలేదే । యికముందు। నుదయంబునొందఁబోఁడే। నిమర
ఎట్టిదోకానడే। కలమేలక్క। మొదలంటఁజేరనీఁడే ॥లాలి॥ నూఱువిధి
కల్పములును । మఱియొక్క । నూఱుహరికల్పములును । నూఱుశివక
ల్పములును । బోయినన । నూనముగఁదానుండునె ॥లాలి॥ భువనజాల
ములెల్లను । దనయందుఁ । బుట్టిగిట్టుచునుండునే । భువనస్వరూపుఁడ
మ్మ । యీబాలు । నెవఱెఱిఁగికొలుతురమ్మ ॥లాలి॥ అతలంబుపాద
యుగమే । గుల్ఫములు । నతివెరోవితలజగమే । సుతలంబుజంఘయు
గమే । జానుగులు । ధృతిమహాతలలోకమే ॥లాలి॥ రీఁనిరసాతలంబే।
యూరులుక । టిస్థలితలాతలంబే । భావింపఁబాతాళమే। నాభ్యధో।
భాగంబుదెలియవశమే ॥లాలి॥ ధరణియేనాభితలము । నుదరంబు।దగ
భువర్లోకమగును । సురలోకమేహృదయము । కంఠంబు । వరమహ
ర్లోకమగును ॥లాలి॥ జనలోకమాననంబే । కనుబొమల । సందునఁద
పోజగంబే । ఘనతమూర్ధ్నిస్థలంబే । సత్యలో। కంబుశ్రుతిసమ్మతం
బే ॥లాలి॥ ఆవిరాట్పూరుషునకు । శ్రోత్రేంద్రి । యంబుదశదిక్కులగు
ను । ఆవాయువేచర్మము । అశ్వనీ । దేవతలునాశికంబు ॥లాలి॥ భా
నుఁడేనయనంబులు । యాదసాం । పతియెజిహ్వేంద్రియంబు । షా

ణియుగ్మమెయింద్రుఁడు । కృపీట । యోనివాగింద్రియంబు ॥ లాలి ॥
పదములేయచ్యుతుండు । మృత్యువే । గుదముగుహ్యాంబజుండు । మది
యేసుధాకరుండు । నలచతు । ర్వదనుఁడేబుద్ధియగును ॥ లాలి ॥ చి
త్తమే క్షేత్రజ్ఞుఁడు । అహమనే । వృత్తియేశంకరుండు । యిత్తెఱంగున
సర్వముఁ । దానైమె । యిమ్మహామహుఁడువెలసె ॥లాలి। ఒంటిగా
నుండునమ్మ । యన్నిటిని।యంటియంటడుఁగదమ్మ । కొంచెపనులెఱుఁ
గఁడమ్మ । యేలాటి।కోరికలుగోరఁడమ్మ ॥లాలి॥ సుఖదుఃఖములుగో
రఁడే । యెప్పటికి । క్షుత్పిపాసలునులేవే । యఖిలంబుమరచునమ్మ।
తనయందె । యఖిలంబునిలుపునమ్మ ॥లాలి॥ ఆద్యంతశూన్యుఁడతఁ
డు । నిగమాంత । వేద్యుఁడీశ్వరుఁడతండు । సద్యోఫలదుఁడతండు।హృ
ద్యాన । వద్యచరితుండతండు ॥లాలి॥ అతడెఁపోపరమాత్ముఁడు । నా
రాయ। ణాఖ్యదాసార్చితుండు। వెతుకఁగానేలనతఁడు। మైలవర। వెం
కటశివాఖ్యగురుఁడు ॥లాలియనిపాడరమ్మ ॥

ముఖారిరాగము ॥ రూపకతాళము.

పోరేమీయుసికిపట్ల, కోరామామణులార ॥పోరే॥ రారెవేకు
వనులేచి । కారణగురుఁ, జేరఁగనిపు, డూరకఁజను, దేరుడింకఁ॥బోరే॥
యోగామృత, సాగరమగ్నుఁ, డైగురుఁడ నాఁడిదిగో । ప్రాగల్భ్య
ముఁజూపవలదు ।రాగంబున, మీగిముల, కేగుండిఁక,జాగేటికిఁ॥బోరే॥
ఎఱుకమఱపులనుటెంటిని, నెఱుఁగకమైమఱచి । నిరతిశయానందసౌ
ఖ్య। పరుఁడైశుభ, కరుఁడైగురు, వరుడుండెను, దటిగాదిది ॥పోరే॥
అందంబుగవిషులోన్నని, యండెంతోమోదంబును । బొందుచురంజిల్లె
నుమీ । సందడులిఁక, నెంచకునర, విందాననలందఱుఁగూడి ॥పోరే॥
వేవేగమైలవరపు, వేంకటశివగురుడుఁ । శ్రీవినినారాయణశర్మ । ధీ
వాసుం, డైవేడుక, తోఁవెలస్గెను, నీవేళకుఁ ॥బోరే॥

హెచ్చరికె ॥ ఏలపాట ॥ అటతాళము.

యోగనిద్రాలోలుఁడగుచు । మాగురుఁడుమేరుశిఖర । భాగ
ముపైఁబవ్వళించెను ॥ఓదిక్పాలులారా ॥ జాగరూకులైమీరుండుఁడీ ॥

ప్రాకటముగఁ బద మొదలు । లేక యేకాకారముగను । లోకములనిండియున్నాఁడు ॥ ఓశచీనాథా । జోకతోడ నీవు హెచ్చరిక ॥ తాన నేటియహమునడఁచి । తానుండేటి తావు నేరి । తాను తానై యలరుచున్నాఁడు ॥ ఓవీతిహోత్రా ॥ మానుగను నీవు హెచ్చరిక ॥ అజ్ఞానమును నంటఁగాల్చి । యాజ్ఞాచక్రమునకుఁ బయిన । ప్రజ్ఞానమునంటియున్నాఁడు ॥ ఓదండధరా ॥ ప్రజ్ఞగలిగి నీవు హెచ్చరిక ॥ సత్తుచిత్తులను రెంటి । సమరసపరచియభేద । వృత్తినానందింపుచున్నాఁడు ॥ ఓనిఋతినాథా । బత్తిగలిగి నీవు హెచ్చరిక ॥ అప్రమేయహంసరూప । ధీప్రకాశతుర్యానంత । స్వప్రకాశాత్ముఁడై యున్నాఁడు ॥ ఓతోయాధీశ ॥ సప్రీతితో నీవు హెచ్చరిక ॥ దశవాయువులను దన । వశముఁ జేసుకొని పర । వశముఁ జెందియలరుచున్నాఁడు ॥ ఓవాయుదేవా ॥ విశదముగ నీవు హెచ్చరిక ॥ దృష్టజగమునొక్కసారి । నష్టపరచి చిన్మాత్రావ । శిష్టుఁడై రంజిల్లుచున్నాడు ॥ ఓయక్షరాజ ॥ స్పష్టముగ నీవు హెచ్చరిక ॥ వేంకటశివాఖ్యగురుఁడు । పొంకముగఁ జిదాకాశప । ర్యంకమునఁ బవ్వళించెను ॥ ఓయీశానేశా ॥ శంక లేక నీవు హెచ్చరిక ॥

మేలుకొలుపు ॥ అటతాళము ॥ భూపాళరాగము.

మేలుకొను శ్రీగురువరేణ్యా । మేలుకొను శిష్టాగ్రగణ్యా । మేలుకొను సస్ఫుటశరణ్యా మేలుకొనవయ్యా ॥ గురువర ॥ మేలుకొనవే ॥ ఏడుకోటల నడుమ బంగరు । మేడలోపల ముక్తికామిని । తోడఁ గూడుకయున్నయోగా । రూఢ మేల్కొనవె ॥ గురువర । రంగుగను రాగాదిమలముల । డంగఁ జేయుటకై త్రివేణీ । సంగమంబున స్నానమును సలుపంగ మేల్కొనవే ॥ గురువర ॥ సారముంగ భేరీమృదంగా । ద్యారవంబులు మ్రోయుచుండెను । గూరిమితో నాలింపఁ బ్రణవా । కార మేల్కొనవే ॥ గురువర ॥ నేరుపున నీరూపమరయఁగఁ । గోరి పుణ్యాంగనలు తత్త । ద్వారముల హారతులుగొనియు । న్నారు మేల్కొనవే ॥ గురువ

ర॥ చోరులార్గురునొక్కసారిగఁ । జేరవచ్చిరివారినెల్లను । దూరము గఁబోఁదోలసద్గురు । వీరమేల్కొనవే ॥ గురువర ॥ పంచఁగాచిపరు న్నశిష్యుల । కించితంబుగజ్ఞానమ్మునుబో । ధించిపాలించఁగనుగడుద య । యుంచిమేల్కొనవే ॥ గురువర ॥ ధరణిలోనారాయణాహ్వ య । దాసునకుశుభమొసఁగమైల । వరపువేంకటశివగురూత్తమ । స రగమేల్కొనవే ॥ గురువర ॥

మేలుకొలుపు ॥ అటతాళము.

అయ్యయ్యోయిదివఱకు । నజ్ఞానివైయుండి । యతికష్టమొంది తిలేరా । చయ్యనయిఁకనైన । సద్గోష్ఠిగలిగివి । శ్రాంతినొందుముగా నిలేరా ॥ జీవ తెలివిగలిగియుండరా ॥ తెలివిగలిగియుండు । దేహము నేనని । కలవరమొందకలేరా । వలనొప్పఁజెలిసెటి । వాఁడనునేనని । తెలిసినఁజాలునులేరా ॥జీవ॥ ఇన్నాళ్లునీలోన । నిన్నునీవెఱుఁగక । యేమాఱియుంటివిలేరా । మున్నుగమాయనా । మూలాముఁబోఁదోలి నిన్నెఱుఁగుదుగానిలేరా ॥ జీవ ॥ భావములోపల । దేవుఁడువేఱని । భ్రమజెందియుంటివిలేరా । వేవేగఁజూచిన । జీవదేవులకు । వేఱెన్న టికిలేమలేరా ॥ జీవ ॥ ముకురమునందుఁద । ప్పకఁబ్రతిబింబము । అక లంకముగఁదోఁచులేరా । ముకురముభిన్నమై । పోయినరెండవది । ము ఖ్యబింబముజేరులేరా ॥ జీవ ॥ తటుకునఁదటాకో । దకమెభిన్నంబు గ । ఘటమునసుండనులేరా । ఘటతటాకములఁజ । క్కఁగఁదోఁచియు నుదకమొ । కటిగాఁగలియునులేరా ॥ జీవతె ॥ అంచితముగబుద్ధి । యందుబ్రహ్మమెప్రతిఫ । లించిజీవుండాయెలేరా । మించియాబుద్ధి న । డంచినయవిరెండు । మిళితమైపోవునులేరా ॥ జీవతె ॥ ఇవినా మనోబుద్ధు । లింద్రియవృత్తులు । నివియునేనుకోకలేరా । భవనవా సునకుఁద । ద్భవనవస్తువులన్ని । భువినివేఱుగాదెలేరా ॥జీవతె॥ప్రా ణివికృతులకు । బద్ధుఁడవైయెపుడు । బాధింపఁబడనేలలేరా । ప్రా

ణిపగాపీవు । పరికింపఁగనుసర్వ । ప్రాణిసాక్షివిగానిలేరా ॥ జీవతె॥
సారములేనిసం । సారసాగరమునఁ । జేరిమునుఁగఁగనేలలేరా । ధా
రాళముగనుదా । ళ్లూరినారాయణ । దాసబోధవినిలేరా ॥ జీవతె ॥
బరువడిరజ్జుస । ర్పభ్రమవంటిప్ర । పంచమునమ్మకులేరా । ధరలోన
శ్రీశైల । వరపువేంకటశివ । గురుపాదములునమ్మిలేరా ॥జీవతె॥

గొబ్బిపాట॥ నాదనామక్రియరాగము ॥ అటతాళము.

గొబ్బి ॥ శ్రీగురుపదపద్మములు । చిత్తములోనుంచరే ॥గొబ్బి
యళ్లో ॥ గొ ॥ అష్టాంగయోగమురీతి।స్పష్టముగఁదెలియరే॥గొ॥గొ॥
ఎనుబదినాలుగువిధా । సనములుసాధించరే ॥గొ॥గొ॥ పంచముద్రల
నువివ । రించికాంచఁగదరే॥గొ॥గొ॥ నాదబిందుకళలవిధము । మోద
మునదెలుఁగరే ॥గొ॥గొ॥బిందువందుమనసునిలిపి।పొందుగఁగళోఁజూడ
రే॥గొ॥గొ॥పదిరీతులమొరయుచుండు । ప్రణవనాదముఖినరే॥గొ॥గొ॥
ఎరుపుతెలుపునలుపుదాటి । మెరుకనువివరించరే ॥గొ॥గొ॥ నీలాంత
రాళములోన । నీవారశూకముగనరే ॥గొ॥గొ॥ అందుహిరణ్మయతే
జ । ముందిదానిఁగాంచరే ॥గొ॥గొ॥ ఆతేజమేవిబుధులాపో । జ్యోతి
యందురెఱుఁగరే॥గొ॥గొ॥వేడుకతోముక్తికాంత । తోడఁగూడియా
డరే ॥ గొ ॥ గొ ॥ మండలములకవలనుండే। మహిమయేమోచోద్య
మే ॥గొ॥గొ॥గంగయమునసరస్వతి।సంగమందుమునుఁగరే ॥గొ॥గొ॥
కోశములకవలిస్వప్ర । కాశమెంతోయందమే ॥గొ॥గొ॥ నిర్వికల్పస
మాధిలో । నిలిచితేనుదోఁచునే॥గొ॥గొ॥ వెలుఁగులన్నిగూడియుండే।
వెలుఁగుచుండుఁగదరే॥గొ॥గొ॥ జిత్తర్వువ్రాసినరీతిఁ । చిత్రముగఁదోఁ
చునే ॥గొ॥గొ॥ వన్నెలన్నిలేనిపండు । పెన్నెలట్టెకాసునే ॥గొ॥గొ॥
శుద్ధస్ఫటికాకారమై । శుభ్రముగఁదోఁచునే ॥గొ॥గొ॥ అన్నివన్నెల
డఁగిపట్టి । యచలమేచూపట్టునే ॥గొ॥గొ॥ ప్రకృతిరహితమైనయట్టి।
బట్టబయిటికేగరే ॥గొ॥గొ॥ దృగ్దృశ్యములడఁగినట్టి । దేశమెంతయో

గ్యమే ॥ గొ ॥ గొ॥ భ్రాంతిచేతదృశ్యములు । బహుళముగఁదోఁచు
నే ॥గొ॥గొ॥ భ్రాంతిదీసి,తేనుపూర్ణ । బ్రహ్మమేకనపట్టునే ॥గొ॥గొ॥
వాక్కుచేతనిట్టిదని । వర్ణింపఁగఁజాలమే ॥గొ॥గొ॥ మనసుచేతదా
నిపూర్ణ । మహిమఁదెలియశక్యమే ॥గొ॥గొ॥ గుట్టులేనిబయిటగొబ్బి ।
దట్టియాటలాడరే ॥గొ॥గొ॥ పూర్ణమైనబట్టబయిటఁ । బూనిగొబ్బి
యాడరే ॥గొ॥గొ॥ కోరికలులేనిబయిట।గొబ్బిదట్టియాడరే ॥గొ॥గొ॥
బయలులోబయలుపెలి । బయలుగల్పియాడరే ॥గొ॥గొ॥ ఎఱుకమఱ
పులనువదలి । యేకముగనాడరే ॥గొ॥గొ॥ బాలోన్మత్తజడులభంగి ।
భ్రాంతిలేకనాడరే ॥గొ॥గొ॥ పఱఁగసర్వంఖల్విదం । బ్రహ్మమనుచు
నాడరే ॥గొ॥గొ॥ బ్రహ్మైవాహమస్మియనుచుఁ । బట్టుగలిగియాడ
రే ॥గొ॥గొ॥ నిత్యానందోహమనుచు । నిశ్చయముగనాడరే॥గొ॥గొ॥
పునరావృత్తిరహితమనుచుఁ । బూర్ణులగుచునాడరే ॥గొ॥గొ॥ పునరు
త్థానములేకఁ । బొంకముగనాడరే ॥గొ॥గొ॥ వేంకటశివాఖ్యయోగి ।
వృత్తియిట్టిదెఱుఁగరే ॥గొ॥గొ॥ నారాయణశర్మకిట్టి ।సారబోధదొరి
కెనే ॥గొబ్బియళ్లో॥

క ॥ భువిలోఁదాఁ శ్లోకులో । ద్విపుఁడగునారాయణాభి*ధానకవికృతం ।
బవుసద్గురునివిలాస । శ్రవణపఠనమాత్రమోక్ష*సంపతలాదవు॥

చంపకమాల, షట్పది.

కలుములలేమనెయ్యమునఁ*గన్నకుమారునికూర్మిపట్టిము । ద్దులచెలితాత
వైరిసుతుఁ*ద్రుంచినశూరునికాంతతల్లిపైఁ । దలఁగకనున్నదానిపయి*దానిపయిఁ
బుట్టియున్నదానిపై । నిలిచినదానిపైనిలిచి*నత్యవిరాజితుఁడైనమేటికే । వలను
గరాజుఁబోలుకుల*వార్థిసుధాకరుఁడైనవేంకటా । చలవరమంత్రికిచ్చునని*శంబుజతు
ర్విధపూరుషార్థముల్ ॥

తత్సద్బ్రహ్మార్పణమస్తు.

10028